



# శ్రీసాయి దర్శన్

సాయిప్రబోధ ప్రచార మాసపత్రిక

| సంపుటి-7 | జనవరి - 2008 | సంచిక 2 |
|---|---|---|

## SRI SAI DARSHAN

*(SaiPrabhodha Prachar Monthly)*

Editor :
**Raojee**

Associated Editor :
**A. Lakshmi**

**Subscription Rates**

| | |
|---|---|
| Maharaja Poshakulu | Rs.1,501-00 |
| Life Membership (20 Yrs) | Rs.751-00 |
| For 3 Years | Rs.275-00 |
| For 1 Year | Rs.100-00 |

M.O's / DD's may be drawn
in favour of
**SRI SAI DARSHAN**
Dammaiguda, Nagaram Post,
Hyderabad - 500 083.
Phone : 040-65640220
Cell : 98667 48099
e-mail : srisaidarshan@rediffmail.com
Website : www.srisaidarshan.org.in


**శ్లో॥ త్యజేజ్ఞాన నిర్మాల్యం**
**సోహంభావేన పూజయేత్**
**అభేదదర్శనం జ్ఞానం**
**ధ్యానం నిర్విషయం మనః**

*(స్కందోపనిషత్తు)*

తా॥ అజ్ఞానమనే వాడినపూలను తొలగించాలి. ఆ భగవంతుడే నేననే భావంతో పూజించాలి. ఏకత్వదృష్టే అసలైన జ్ఞానం. మనస్సులో ఆలోచనలు లేకుండా ఉంచుకోవడమే ధ్యానం.

# విషయసూచిక


సంపాదకీయం........................................................3
శ్రీసాయిసద్గురు సమర్థ-సగుణోపాసన..............................4
సాయి సచ్చరిత + గురుచరిత్ర=గురుకృపకు పరిపూర్ణత..............5
సర్వాంతర్యామి శ్రీసాయిబాబా........................................9
సత్యస్వరూపుడు శ్రీసాయి............................................15
సుందరీకాండ..........................................................20
శ్రీసాయిబాబాను సేవించి తరించిన భక్తులు.......................26
బాబా దర్శనం.........................................................37
సాయినాథ ఉవాచ......................................................41
సాయిస్మరణ...........................................................47
మకర సంక్రాంతి.......................................................48
సారభారమ్ముల సాయి................................................50
అష్టగణపతి క్షేత్రములు ..............................................51
సాయిసచ్చరిత నుండి................................................54
శ్రీలలితా సహస్రనామములు..........................................56
ఆత్మతత్వ విచారము..................................................58
అసలైన ఆరోగ్యానికి సిసలైన అవసరాలు............................61
లేఖలు.................................................................62
వార్తలు................................................................64




## సంపాదకీయం

శ్రీసాయినాథాయనమః

ఈ నూతనసంవత్సర సందర్భంగా శ్రీసాయిదర్శన్ పాఠకులకు అందరికీ శ్రీసాయినాథుడు, సర్వాంతర్యామియై, మనందరి హృదయములలో, ఇప్పుడిచ్చట జ్యోతిస్వరూపిగా, మీ అందరి వివిధనామరూపములలో ప్రకాశించుచుండెనో, ఆ సచ్చిదానంద సాయిస్వరూపుడు మీ అందరినీ ఆయురారోగ్యములతో, నిత్యశాంతితో, పూర్ణానందముతో నిరంతరము బ్రోచుగాక, మన అమూల్యమైన కాలాన్ని ప్రతిక్షణము జాగ్రత్తగా వినియోగిస్తూ మనం భగవంతునిలో నివసిస్తూ, ఇతరులు కూడా ఆయనలో నివసించుటకు తోడ్పడుతూ జీవించటం ఎంత ధన్యమైనది. జరిగిపోయిన గతాన్ని, అనిశ్చితమైన దానిని మరచి వర్తమాన కాలములో జీవించుట ధన్యతమము, ఉపయోగకరమైనది.

లోకా స్సమస్తా స్సుఖినో భవంతు !

ఓం శాంతిః శాంతిః శాంతిః

హరిః ఓం తత సత్ ఓం

**- రావూజీ**

# శ్రీసాయిసద్గురు సమర్థ-సగుణోపాసన

మూలం :- శ్రీకృష్ణారావ్ జోగేశ్వర్ భీష్మ అనుసరణ : నైనారు అప్పాస్వామి

ప్రథమ భాగం- కాకడ ఆరతి 9 (గత సంచిక తరువాత భాగం)

(ఉదయం 5.00గం॥లకు నేయితో ముంచిన చేదివిటీలతో ఆరతి ఇస్తూ ఆలపించు ప్రార్థన)

**ప్రభాత ప్రార్థనాష్టకం**



(6) ఆహా ! ఈ శుభసమయాన
గురువు మేల్కొంచి ఆసీనులయ్యారు
తమ పాదాశ్రితభక్తుల నొకమారు
వీక్షించినంతనే నాశమగు నాపదలు
అట్టి సుహితకారి గురుదేవులు
మరి ఎవరు లోకాన చూడ
సమర్థసద్గురువు శ్రీసాయినాథులు
కరుణించి నెరవేర్చు మన కోరికలను.

(7) ఎంతటి గొప్ప మేధావియైనా
గురుకృపను బడయక
తన హితము నెరుగగా లేడు
అతని మాటలు ప్రతాపాలగును.
ఏకాగ్రభక్తితో గురుని పాదముల
నాశ్రయించిన చాలు తీరు కోరికలు
సమర్థసద్గురువు శ్రీసాయినాథులు
కరుణించి నెరవేర్చు మన కోరికలను.

8. నా హృదయమందిరాన, శ్రీ గురుదేవా !
స్థిరముగా నుండమని నా వినతి సాయీ !
గురుదేవు రూపమీ విశ్వమెల్ల
అను భావమును నిల్పు నా మదిలోన
సత్కృతుల సలుపగా శక్తిబుద్ధుల నిమ్ము
ఓ జగత్పావనా ! నన్ను బ్రోవుమటుల
సమర్థసద్గురువు నెరవేర్చు మన కోరికలను
సమర్థసద్గురువు శ్రీసాయినాథులు
కరుణించి నెరవేర్చు మన కోరికలను. (సశేషం)



# సాయిసచ్చరిత్ర + గురుచరిత్ర = గురుకృపకు పరిపూర్ణత

**అరిగే రామారావు,** *ఎ.యన్.యల్.పార్శెల్ సర్వీసు, హైదర్‌గుడా,*
*హైద్రాబాద్ సెల్ : 9849991383*



శ్రీ దత్తసంప్రదాయములోని రెండవ అవతారం శ్రీపాదశ్రీవల్లభుల వారు. వీరు తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో జన్మించారు. మూడో అవతారమూర్తి శ్రీనరసింహసరస్వతి స్వాములవారు. వీరు కర్నూలుజిల్లా, శ్రీశైలప్రాంతంలో తమ అవతారాన్ని చాలించారు. పాతాళగంగతీరములోని కదళీవనంలో అంతర్ధానమైనారు. ఒక అవతారం ప్రభవిల్లిందీ, మరో అవతారం పరిసమాప్తమైనది మన ఆంధ్రదేశంలోనే అవటం మనం చేసుకున్న పుణ్యవిశేషం!

అందుకేనేమో, అయిదవ అవతారమూర్తి అయిన షిర్డీసాయిబాబాగారి సాయితత్త్వం ఆంధ్రదేశంలో ఈనాడు వాడవాడలా వ్యాపించింది.

సాయిచరిత్రకు, శ్రీగురుచరిత్రకూ ఒక దివ్యానుబంధం వుంది. గురుచరిత్రను పారాయణం చేయమని సాయిబాబా స్వయంగా తమ భక్తులకు ఉద్బోధించారు.

హరివినాయక సాఠే, కుశాభావు అనే భక్తులను గురుచరిత్ర పారాయణ చేయమని ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం పారాయణం పూర్తిచేసిన తర్వాతనే వారిని అనుగ్రహించారు.

శ్రీసాయిసచరిత్ర గ్రంథరచయిత హేమాడ్‌పంత్ కూడా సంవత్సరాల తరబడి గురుచరిత్రను పారాయణం చేశారు. అందుకేనేమో అతనికి సాయిబాబా దివ్యసాంగత్యం లభించింది. బాబాగారి నిత్యసాంగత్యంలో సాయిమహిమలు అనేకం ప్రత్యక్షంగా చూచి తరించారు. సాయిసచ్చరిత్రను వ్రాయగలిగాడు. మనందరికీ నిత్యపారాయణగ్రంథంగా అందించారు.

ఈ రెండు గ్రంథాలలోని అనేక ఉదంతాలూ, సంఘటనలూ ఒకదానినొకటి సారూప్యాన్ని సంతరించుకున్నాయి.

గురుచరిత్రలోని త్రివిక్రమభారతి కథకూ, సాయిచరిత్రలోని మూళేశాస్త్రి కథకూ పోలికలు వున్నాయి. ఇద్దరికిద్దరూ అహంకారపూరితులు. త్రివిక్రమభారతికి తానొక గొప్ప నృసింహోపాసకుణ్ని అని అహంకారం. మూలేశాస్త్రికి తానొక మహాశాస్త్రవేత్తననీ, పూర్వాచారపారాయణుణ్ణి అని అహంభావం.

త్రివిక్రమభారతి మొదటిసారిగా నరసింహసరస్వతీస్వామిని చూసినప్పుడు నిరశనభావం కలిగింది. సర్వసంగపరిత్యాగం చేసిన ఈ సన్యాసికి ఈ పల్లకీలు, మేళాలు, ఇంతమంది శిష్యబృందాలు ... ఈ ఆర్భాటం ఏమిటని కోపగించుకున్నాడు. ఇలాగే మూలేశాస్త్రికి కూడా సాయిబాబాని మొదటిసారిగా చూచినప్పుడు అందరిముందు చేయిచాపి దక్షిణ అడిగే ఫకీరని చులకనభావం కలిగింది.

తర్వాత త్రివిక్రమభారతి చతురంగసమేతుడై మేనాలల్లో వూరేగింపుగా సాగుతున్న నరసింహసరస్వతిస్వామిని చూశారు. ఊరేగింపులో మేనామోసే బోయిలూ, పటాలంలోని సైనికులూ, స్వామివారి శిష్యులూ ప్రతిఒక్కరూ స్వామివారిలాగే కనిపించేసరికి ఖంగుతిన్నాడు. ఇందులో స్వామివారు ఎవరు,



ఆయన కానివారు ఎవరు, సర్వం ఆయన రూపమే ! అంతటా స్వామివారే ! అప్పుడతనికి కనువిప్పు కలిగింది. అహంకారం తొలగిపోయింది. ఆయన పాదాలమీద పడ్డాడు. ఆ తర్వాత అతడు స్వామివారి గొప్పశిష్యుడైనారు.

మూలేశాస్త్రి విషయంలో కూడా ఇదే జరిగింది. బాబా గాలి సోకితేనే మైలపడిపోతానని దూరంగా జరిగి నిలబడ్డాడు. హారతిసమయంలో బాబా కూర్చునే స్థానంలో బాబాకు బదులు తన గురువైన ఘోలప్‌స్వామి కూర్చునట్లు కనిపించారు. ఎప్పుడో చనిపోయిన తన గురువుని బాబా స్థానంలో చూచి ఆశ్చర్యపోయాడు. తన కళ్లకు కట్టిన అహంకారపుపొర తొలగిపోయింది. బాబాగారికి పాదాక్రాంతుడైనారు.

అదేవిధంగా గురుచరిత్రోని మూర్ఖపండితుల వుదంతం. సాయిసచ్చరిత్రలోని జహ్వర్‌ఆలీఅనే కపటగురువు ఉదంతం కూడా ఒకే మాదిరిగా వుంటాయి. ఆ పండితులు తాము వేదవేదాంగకోవిదులమనీ మహాపండితులమనీ విర్రవీగుతుండేవారు. సాటి పండితులను అవమానించారు. ఆ క్రమంలో సాక్షాత్తూ నరసింహసరస్వతిస్వామి వారినే తమతో వాదించమని సవాలుచేశారు. అప్పుడు గురుదేవులు ఆ దారినపోతున్న ఒక హరిజనుణ్ని పిలిచాడు. అతడితో వాదించమన్నారు. గురుదేవుల అపారమహిమావిశేషంతో ఆ హరిజనులలో శాస్త్రజ్ఞానం ఉదయించింది. అతడి చేతిలో ఆ వేదపండితులు చిత్తుగా ఓడిపోయారు.

జహ్వర్‌ఆలీ కూడా షిరిడీ మారుతీ దేవాలయంలో వుండే దేవీదాసుతో శాస్త్రవాదనలో చిత్తుగా ఓడిపోయాడు.

గురుచరిత్రలో భాస్కరయ్య అనే పేదబాపడు చేత సోలెడుబియ్యంతో నరసింహసరస్వతి స్వాములవారు ఊరివారందరికి సమారాధన చేయించారు. సోలెడు బియ్యంతో వండిన భోజనపదార్థములమీద తమ శాటీని కప్పించి, తమ కమండలములోని వుదకంతో సంప్రోక్షించారు. పంచభక్ష్యపరమాన్నాలతో ఊరివారందరికి సంతృప్తిగా భోజనం పెట్టించారు.

దీనికి సరిపోయే వుదంతం సాయిచరిత్రలో వుంది. బాలాజీనేవాస్కర్ సాంవత్సరీకమునకు పిలిచినవారికంటె ఎక్కువమంది అతిథులు వచ్చారు. అభాసుపాలు అవుతాం అని అతని భార్య భయపడింది. అమె అత్తగారు బాబాను ప్రార్థించింది. భోజనపదార్థాల మీద బాబా ఊధిని చల్లింది. పాత్రలపైన గుడ్డను కప్పించి వడ్డన ప్రారంభింపజేసిరి. బాబా మహిమ ! వచ్చినవారందరూ తృప్తిగా భుజించిన తరువాత కూడా పదార్థాలు ఇంకా మిగిలిపోయాయి.

గంగాంబనే ముట్లుడిగిన అరువది సంవత్సరాల గోద్రాలుకు శ్రీనరసింహసరస్వతీస్వామి 'సుపుత్ర ప్రాప్తిరస్తు' అని దీవించారు. సంవత్సరం తిరక్కుండానే ఆమెకు పండంటి బిడ్డను కన్నట్లు గురుచరిత్రలో వుంది. 27 సం॥లైనా సంతానం లేని సఖారామ్ ఔరంగాబాద్కర్ భార్యకు సాయిబాబా దీవెనతో సంతానం కలిగినట్లు మనం సాయచరిత్రలో చూస్తాం.

ఇలా పోలికలు వున్న ఉదంతాలు ఈ రెండు గ్రంథాలల్లో మరెన్నో వున్నాయి.

సాయిభక్తులందరూ సాయిచరిత్రతో పాటు గురుచరిత్రను కూడా పారాయణము చేసినప్పుడే గురుకృపకు సంపూర్ణంగా పాత్రులవుతారు ! ❑



# సర్వాంతర్యామి శ్రీసాయిబాబా

**తిరుమలశెట్టి వేంకటసుబ్బారావు,** *శ్రీషిరిడీసాయిబాబామందిరము, కొవ్వాడ*



తాత్యాపటేలు షిరిడీలో ఉన్న ఒక ధనవంతుడు. పటేలు కుటుంబసభ్యులు అందరూ బాబాకు మంచి భక్తులు. వారందరికి బాబాపట్ల మిక్కిలి ప్రేమ. బాబాకు కూడా వారియందు అట్టి అనురాగమే.

ఒకనాటి మధ్యాహ్నము భక్తులతో బాబా దర్బారు కోలాహలముగా ఉన్నది. అప్పుడు తాత్యాపటేలు భార్య బాబావద్దకు వచ్చి, "బాబా ! మీరు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి, భోజనం అందజేస్తున్నాను. ఒక్కరోజు మీరు స్వయంగా మా యింటికి వచ్చి భోజనము చేయవచ్చు కదా !" అని ప్రశ్నించెను.

ఆమె మనో సంకల్పము గుర్తించిన సాయి "అమ్మా ! తప్పక మీ యింటికి భోజనమునకు వస్తాను. ఈ రోజు సాయంత్రమే మీ యింటికి వస్తాను. మీ యింటికి వచ్చాను కదా అని అని లోకువ తీసుకుని కసిరి కొట్టకూడదు సుమా !" అంటూ బాబా తన అంగీకారము తెలియజేసారు.

అందుకు తాత్యాపటేలు భార్య "ఏమిటి బాబా ! అంత వింతగా మాట్లాడుచున్నారు. ఎప్పుడైనా మిమ్ము చూసి విసుక్కున్నానా? ఎందుకు నామీద అనవసరంగా అభాండాలు వేస్తారు? సరే ! పొద్దుపోతుంది. నేను త్వరగా యింటికి వెళ్ళి, మీ కొరకు భోజనం సిద్ధంచేసి, మీ గురించి ఎదురుచూస్తాను"

అంటూ మశీదు విడిచింది.

సాయంత్రం అయ్యింది. పేణీల పిండి వంటతో భోజనం తయారుచేసి, బాబా కొరకు ఎదురుచూస్తూంది తాత్యా భార్య. కాని బాబా వస్తున్న జాడ మాత్రం కన్పించలేదు. ఇంతలో ఆకస్మాత్తుగా ఒక నల్లకుక్క ఎక్కడ నుండో గబగబా వచ్చి, లోన జొరబడి, బాబాకొరకు సిద్ధంచేసిన అన్నం పళ్ళెం అందుకోవాలని నోరు తెరిచింది.

అంతవరకు బాబా రాకకొరకు గుమ్మంలో ఎదుకుచూస్తూ ఉన్న తాత్యా భార్య ఈ దృశ్యాన్ని ఆకస్మాత్తుగా చూసి, కంగారుపడి బాబా కొరకు సిద్ధం చేసిన భోజనాన్ని, యీ పాడుకుక్క ఎంగిలి చేయాలిన చూస్తుందనే కోపంతో ఆమూలనే ఉన్న ఇనుప ఊచను ఎత్తి కుక్కపైకి బలంగా విసిరికొట్టింది. ఆ దెబ్బను తప్పించుకుని, వచ్చినదారినే తిరుగుముఖం పట్టింది ఆ కుక్క. చీకటి పడుతున్నా బాబా మాత్రం రాలేదు. చూచి, చూచి విసుగుచెందిన ఆమె ఇక బాబా రారు అని నిర్ణయించుకుని భోజనం పళ్ళెం పట్టుకుని మశీదుకు వెళ్లింది.

ఆమె రాకను గమనించిన సాయి ఆమె వైపు చూస్తూ "అమ్మా ! నీకీ బిడ్డపై ఇంకా కోపం తగ్గలేదా? ఇంటికి రమ్మని పిలిచి, ఇనుప కడ్డీ విసిరి కొట్టావు. ఎలాగో తప్పించుకున్నాను. లేకపోతే ఈసరికి నాతల పగిలేది" అన్నారు సాయి.

ఈ మాటలు విన్న తాత్యా భార్య నిర్ఘాంతపోయి చూస్తూ నిలబడింది. అంత సాయి అక్కడ ఉన్నవారిని అందర్నీ ఉద్దేశించి "భక్తులారా ! ఈ సాయి అనగా ఎవరిని మీ ఊహ? ఈ శరీరమే నేను (సాయి) అను భావమును విడిచిపెట్టండి. నేను సర్వాంతర్యామిని. సర్వజీవులలోను నివసించివున్న నన్ను



సర్వవ్యాపిగా గుర్తించండి. ఈ సృష్టి అందలి పిపీలకాది బ్రహ్మపర్యంతము నేనే" అంటూ తాత్యా భార్యను ఉద్దేశించి "అమ్మా ! ఆ నల్లకుక్క ఏమి పాపం చేసింది? నీవు వండిన భోజనం తినాలని గబగబా నీ యింటికి వచ్చింది. దాన్ని భోజనం పళ్ళాన్ని ముట్టనైనా, ముట్టనీయలేదు. పైగా బలమైన యినుప ఊచను విసిరికొట్టావు. నీవు చూపిన కాఠిన్యతకు ఆ కుక్క ఎంత తల్లడిల్లిందో గ్రహించావా? ఇంతకూ... ఆ నల్లకుక్క ఎవరని ఊహిస్తున్నావు? నేను కానా? వచ్చిన నన్ను కసిరికొట్టి, నేను రాలేదని నాపైన అపనిందమోపుతున్నావు. నీకు ఇది న్యాయమా ?" అని ప్రశ్నించారు సాయి.

ఈ మాటలువిన్న తాత్యా భార్య కళ్లు చెమ్మగిల్లాయి. "బాబా ! ఇన్నాళ్లుగా నీవద్ద ఉండి, నీ సేవచేస్తున్నాను. కాని నీవు ఎవరో గ్రహించు శక్తి నాకు లేకపోయింది." అంటూ బాబా పాదాలపై పడి వెక్కి వెక్కి ఏడ్చింది. కనీసం రేపు సాయంత్రం మా యింటికి వచ్చి, విందు ఆరగించవలసినదిగా మరీ మరీ వేడుకుంది.

బాబా ఆమెను ఓదారుస్తూ "నీకు ఇంకా అజ్ఞానం పోలేదు. నీవు పిలిచినా, పిలువకపోయినా ప్రతిరోజు నేను మీ యింటనే భోజనం చేస్తున్నాను. రేపు తప్పక మీ యింటికి వస్తాను" అని అభయము ఇచ్చారు సాయి.

ఆ మరునాడు సూర్యాస్తమ సమయానికి వంటపూర్తిచేసి, భోజనశాల శుభ్రపరచి, బాబా రాకకై ఎదురుచూస్తూ కూర్చుంది తాత్యా భార్య. ఇంతలో ఆ ప్రక్క యింటివారి దున్నపోతు దొడ్డిత్రోవన తిరిగివచ్చి, బాబా భోజనము కొరకై అలికి ముగ్గులుపెట్టి ఉంచిన భోజనశాలలో అడుగుపెట్టడం చూసింది

ఆ ఇల్లాలు. అపరిశుభ్రముగా ఉన్న ఆ పశువు ఆ స్థలమంతా మురికిచేయునేమో అన్న భయంతో మూల ఉన్న కర్రను ఎత్తి బలంగా దాని వీపుమీద ఒక దెబ్బవేసింది. దానితో వీపు చిట్లి రక్తం కారుతూ అంబా! అని అరుస్తూ వచ్చినదారినే ఆ పశువు తిరిగిపోయింది.

ఇంతలో ప్రొద్దుపోయింది. ఇక బాబా వస్తారు అనే ఆశపోయింది. బాబా రానందుకు పశ్చాత్తాపపడుతూ, మశీదు చేరింది తాత్యా భార్య.

"అమ్మా ! నీకు ఇంకా కోపం చల్లారలేదా? భిక్ష ఇత్తును రమ్మని పిలిచి బలంగా కొట్టుట న్యాయమా? ఇంతకూ నేను చేసిన తప్పు ఏమిటి? పిలిచితివి గదా అని, గబ గబా వచ్చి, చనువుగా లోనికి అడుగుపెట్టాను. అందుకు నన్ను దారుణంగా కొడ్తావా? కొట్టింది చాలక మళ్లీ దెబ్బలాటకు వచ్చావా? ఎంత దెబ్బ తగిలిందో చూడు!" అంటూ తన అంగరఖాను పైకి ఎత్తి చూపించారు సాయి.

బాబావీపుమీద పొడవునా ఎర్రగా పొంగి కన్పిస్తున్న దెబ్బ ఆనవాలు, అక్కడక్కడ చర్మం చిట్లి రక్తం కారుతున్న దృశ్యం చూచి, నోటమాటరాక నిలువున కుప్పకూలింది తాత్యా భార్య. ఈ దృశ్యం చూసిన మిగిలిన భక్తులు, విషయం తెలియక అయోమయంలో పడి, సంగతి ఏమిటో తెలియజేయమని ఆమెను ప్రశ్నించారు. విషయమంతా వెక్కి వెక్కి ఏడుస్తూ వివరించింది ఆ యిల్లాలు. నిన్న కుక్కరూపమున విందుచేసిన బాబా, నేడు పశువు రూపమున వచ్చిన సంగతి తెలుసుకుని వారంతా ఆశ్చర్యపడ్డారు. సర్వవ్యాపి శ్రీసాయిభగవాన్‌కు జై! అంటూ వారంతా భక్తితో బాబాకు నమస్కరించి ఆనందించారు.

సాదరంగా సాయి ఆమెను లేవనెత్తి ఓదారుస్తూ, అయినదేదో



అయ్యింది. ఇక మీదట అయినా ఈ సృష్టి అందలి ప్రతిజీవియు నేనుగా గుర్తించి ప్రవర్తించమని గుణపాఠము బోధించి, ఆమెను యింటికి సాగనంపాడు. ఆ మర్నాడు ఆమె పేణీలు చేసింది. ఆ పేణీలకు గండు చీమలు పట్టాయి. వాటిని దులిపి ఆ పేణీలను మరొక యిత్తడి భరణిలో భద్రపరచి, యింటికి తాళం వేసుకుని బయల్దేరి మశీదుకు వచ్చింది.

ఆ సమయంలో బాబా దర్బారు భక్తజనులతో కోలాహలంగా ఉంది. హారతి సమయం అయ్యింది. ఇంతలో తాత్యా భార్య రాకను గమనించిన సాయి ఆమెను చిరునవ్వుతో పలుకరిస్తూ, "అమ్మా ! ఆ పేణీల వంటకము ఎంత బాగుంది. నేను జన్మ ఎత్తాక నిజంగా యింత రుచికరమైన పేణీల వంటకము ఎప్పుడూ తినలేదు. అలా అన్నానని ప్రతిరోజు యిలాగే చేసిపెట్టకు. అతిగా తినడం వలన ఆరోగ్యం పాడవుతుంది సుమా!" సాయి చిరునవ్వు నవ్వారు.

అందుకని ఆ అమాయకురాలు కంటతడిపెడుతూ "బాబా ! నన్ను ఎందుకు ఇంకా ఇలా పరీక్షిస్తావు. అస్తమాను నీ మాయమాటలకు మోసపోవటానికి నేను ఏమి అమాయకురాలను కాదు. నీవు ఏ జంతువు రూపంలో వచ్చి, నాకు కన్పించకుండా ఏడిపిస్తావోనని, యింతవరకు వేయి కళ్ళతో ఎదురుచూస్తూ కూర్చున్నాను. మీరు రాలేదు సరికదా ! ఆ పేణీల వంటకము నిండా గండు చీమలు ఎగబ్రాకాయి. నిన్ను కొట్టాను అన్న కోపం ఇంకాపోలేదా ? నీవే కాదని కసిరికొడితే, నాకు ఇంక ఎవ్వరు దిక్కు?... అంటూ బావురుమని ఏడ్చింది తాత్యాభార్య.

అప్పుడు బాబా ఆమెను ఓదారుస్తూ "నీకు ఇంకా యీ వెర్రిపోలేదా?

ఈ బాబా ఎప్పుడూ అసత్యవాది కాదమ్మా ! ఇంతకూ నీతో అబద్ధం చెబితే నాకు ఏమి కలిసివస్తుంది? నీ అనుమానం యింకా తీరకపోతే, యిదిగో యిటు చూడు” అంటూ తన అంగరఖాను పైకెత్తి చూపించారు సాయి.

బాబా బొడ్డు చుట్టూ గండు చీమలు నోట పేణీముక్కలను కరచి పట్టుకొని తిరుగుతున్నాయి. ఇంకనూ యిదిగో చూడు అంటూ తన చేతిని చాపి గుప్పిలి విప్పగానే అందులో కొన్ని పేణీలు, దానితోపాటు కొన్ని గండు చీమలు ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. బాబా యీ దృశ్యాన్ని చూపిస్తూ...

“బిడ్డలారా ! ఎన్ని విధాలుగా మీకు తెలియజెప్పినా, యీ బాబాను గుర్తించగల జ్ఞానం మీలో లోపించింది. మీ యందు అణిగి ఉన్న అజ్ఞానాన్ని తొలగించాలనే సంకల్పముతోనే కుక్కరూపమున, పశువు రూపమున, పిపీలకాది రూపమున నా కొరకు ఉద్దేశించిన ప్రసాదము తీసుకుని, మీకు విచిత్ర అనుభూతులను ప్రసాదించాను. ఇప్పటికైనా బాబా సర్వవ్యాపి, సర్వాంతర్యామి అని గుర్తించండి. నాకు తెలియనదిదే మీరు ఎవ్వరూ ఏ పనీ చేయలేరు. ఈ సృష్టి అందలి పిపీలకాది బ్రహ్మపర్యంతము నేనే. ఎవరైతే నా మీదనే సంపూర్ణవిశ్వాసముతో ఆధారపడి ఉందురో వారి నందరిని ఎల్లవేళలా వెన్నంటి రక్షింపగలనని విశ్వసించండి” అంటూ తన అభయహస్తమెత్తి ఆశీర్వదించారు సాయి.


సర్వజీవుల యందు శ్రీసాయి ఉన్నారని మనం గుర్తించి, అన్ని జీవుల పట్ల ప్రేమ, అభిమానము, జాలి, కనికరము, దయ కల్గి ఉండాలని సాయి బోధించిన సారాన్ని మనం గ్రహించి ప్రవర్తించాలి.

శ్రీ సచ్చిదానంద సమర్థసద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై



# సత్యస్వరూపుడు శ్రీసాయి

యం. ఉమామహేశ్వరరావు



“మనం పుట్టకముందే, అంటే తల్లికడుపులో పెరుగుతున్నప్పుడే, ఆ దేవుడు మన కడుపులో ఓ ‘పవర్‌ఫుల్ బేటరీ’ పెట్టేస్తాడు. అది పనిచేస్తున్నంత కాలం మనం వుంటాం. ఆనక అదయి పోగానే ఉష్ ! కాకి !! టపా కట్టేస్తాం.... ఇదే మన జీవితం.”

ఈ మాటలన్నీ ఆ మధ్య ఎవరో మహానుభావుడు, చుట్టూ భక్తజనాన్ని పెట్టుకుని బోధిస్తుండగా విన్నాను. అంతా చెప్పేసాక, ఆయన, ఓ పెద్ద చెంబుతో నిండుగా వున్న పాలను కడుపులో పోసుకుని ‘బ్రేవ్’మంటూ తేన్చి, “నా బేటరీ త్వరత్వరగా అయిపోకుండా యిలా దానికి చార్జి చేస్తుంటాన్లెండి” అన్నాడు నవ్వుతూ... భక్తజనం కూడా ఆ మాటలకు నవ్వేసారు.

అంతా విని, నవ్వుకుంటూ వెనక్కి తిరిగి వెళ్లిపోతున్న నన్ను ఎవరో పెద్దమనిషి ఆపేసేడు, “ఏవండోయ్ !” అంటు. ఆయన ముఖంలోకి చూసేరు. ఆయనెవరొ నాకు తెలీదు. నాతో పరిచయం వున్నవాడిలాగ నన్ను సమీపించేడు.

“సదానందస్వామివారు చెప్పింది మీరు – విన్నారు కదా ! మీ అభిప్రాయం ఏమిటి”. నా కళ్ళలోకి చూస్తూ అడిగేడతడు.

“ఇందులో నా అభిప్రాయనికేముంది? మన ఆయుష్షు యింత అని మనం పుట్టినప్పుడే ఆ దేవుడు మన నొసటి మీద రాసిపడేస్తాడు. ఆ ఆయుష్షు

వున్నంతకాలం మనం వుంటాం. అది తీరిపోగానే పోతాం !!"

నా మాటలకు, నావంక విచిత్రంగా చూసేడతడు.

"అదేనండీ ... అలా పోతామని తెలిసికూడా మనం ఎన్నెన్నో పాపాలు, ఎన్నెనో తప్పులు చేస్తున్నాం. మనకింత జీవితాన్నిచ్చిన ఆ దేవుణ్ణి కనీసం రోజుకొక్కసారైనా తలచం. బాధలు కల్గినప్పుడు మాత్రం ఆ దేవుణ్ణి నిందిస్తాం!" ఆవేశంగా వచ్చాయతని మాటలు. ఆ మాటల్లో సత్యం వుందన్నది అందరికీ తెలుసు. నిజమే... మన యొక్క ఈ ప్రపంచాగమనంలో ఏదో ఒక ప్రయోజనం వుండి వుంటుంది. అదేమిటో తెలుసుకోవడానికి మనం ప్రయత్నించం.

ఈ విషయంపై శిర్డీసాయినాథుడో మాటన్నాడు. "మానవ జన్మ ఎత్తినందులకు ప్రతీవాళ్ళు ఉన్నతమైన జీవితం గడపటానికి ప్రయత్నించాలి. సత్వ, రజ,స్తమో గుణాలనో, కులాలనో, మతాలనో, జాతులనో తిట్టుకుంటూ, జీవితాన్ని వృధాగా గడిపేస్తూ, చివరకు ఏమీ పొందలేక, ఏది సాధించలేక, జీవితాలకు నికృష్ఠంగ మార్చుకోకండి."

అన్ని జన్మల్లోను దేవతల జన్మ శ్రేష్ఠమైందని ఎవరో అన్నప్పుడు, బాబా అతన్ని వారిస్తూ యిలా అన్నారు.

"మానవజన్మ అన్ని జన్మలకన్నా అంటే మీరంతా భావిస్తున్నట్లు దేవతల జన్మం కన్నా శ్రేష్ఠమైంది."

ఇందుకో చక్కటి ఉదాహరణ యిస్తారాయన :

"ఆ దేవతలు కూడా మన ఈ భూమ్మీద కొన్ని స్వకార్యాలు పూర్తిచేసుకోడానికి మానవ జన్మ ఎత్తి పూర్తి చేసుకుంటారు తప్ప, దేవతారూపాల్లో కాదు...'' . మనిషికి ముఖ్యంగా కావలసింది



ఆధ్యాత్మికసంపత్తి. కోట్ల మిలియన్ల రూపాయలు యింట్లో మూలుగుతున్నా వానికి నిద్రసుఖాలు ఎలా వుంటాయి? వాటిని నిత్యం కాపాడుకోవడానికి యీ జీవితం చాల్లేదని విచారిస్తూ, ఆ విచారంతోనే తన బ్రతుక్కు, అర్ధం, పరమార్ధం, ఏమిటోనన్న ఆలోచనలేక బ్రతికేస్తూంటాడు.

కొందరైతే రోజూ నిద్రలేచాక దగ్గర్నుంచి, ప్రతీ నిముషం ఏమౌంతుదోనని ఓ 'పంచాంగం' పుస్తకం, తిథి, వార, నక్షత్ర ఫలాలున్న పుస్తకాలు దగ్గరపెట్టుకొని మరీ చాదస్తంగా గడిపేస్తూంటారు. వీళ్ళత్రోవ క్లిష్టమైందే... మరో క్లిష్టమైన త్రోవ భౌతికవాదుల్ది. ఆధ్యాత్మిక జీవితం అంటే, వాళ్ళకు అసలు గిట్టదు. అంతా 'ఫాల్సు' అని కొట్టి పారేస్తూంటారు. కళ్ళతో చూసిందీ, చెవుల్తో విన్నదీ, భౌతికంగా అనుభవిస్తున్నదీ 'నిజం' అని వాళ్ల వాదన. అయితే చూసే ఆ కళ్ళ చాటున, వినే చెవుల వెనుక, అనుభవిస్తున్న సత్యంమాటున ఆ భగవంతుడి శక్తి యొక్క 'స్పర్శ' వాళ్ళెరుగరు. కళ్లు చూస్తున్నాయనీ, చెవులు వింటున్నాయనీ, గుండె కొట్టుకుంటున్నదనీ,మెదడు చక్కగా పనిచేస్తున్నదనీ యిదే నిజమని వాదిస్తూంటారు. కాని ఆ కళ్ళు, చెవులు, మనస్సు, గుండె, మెదడు వగైరాలతో కూడిన శరీరంలోని కరెంట్ (బ్యాటరీ) ఆ భగవంతుడి ప్రసాదమని, ఆయన యిచ్చానుసారమే ఈ జీవన చక్రం కదుల్తోందని గ్రహించలేక అనేక యిబ్బందుల్లో పడిపోతారు.

ఇదంతా తెల్సుకునే సమయం మనకెక్కడిది? సాధకులై ఆధ్యాత్మిక భావన సరస్సులో స్నానం చేసేవారికి మాత్రం తప్పకుండా ఆ దేవదేవుడు సమయం కల్పిస్తాడు. ఈ విషయాన్నే శిర్డీసాయి యిలా అంటారు.

"నా రూపాన్ని, నా నామాన్ని, ప్రతీక్షణం తల్చుకున్న వారితో నేను మమేకమై పోతాను. వాళ్ళే నేనయిపోయి, వారి కష్టాలు, ఆపదలు రూపుమాపి సుఖసంతోషాలు ప్రసాదిస్తాను" అంటారాయన.

సాయి, సాయి అంటూ నిత్యం జపించగా, జపించగా, క్రమక్రమంగా మనలో మార్పు సంభవిస్తుంది. పవిత్ర భావనలు వాటంతటవే చోటుచేసుకుంటాయి. తమోగుణం అజ్ఞానానికి రూపం అయితే, అది నశిస్తుంది. జ్ఞానం ఉదయించే సమయం ఏర్పడుతుంది. అంటే తమోగుణం పోయి ఆ స్థానంలో రజోగుణం ఏర్పడి, తర్వాత 'సత్వ'గుణం వస్తుంది. ఈ విధమైన మార్పులవలన నీతి, నియమపాలన, నిష్ట, ధర్మం అనేవి మనలో కలిగి వ్యామోహాలు కరిగిపోయి, ఆత్మజ్ఞానానికి మార్గం సుగమమై, ఆత్మ గురించిన పరిశీలన ఉత్పన్నతమౌతుంది.

సాక్షాత్ పరమేశ్వర అవతారమైన శంకరాచార్యులు వ్రాసిన "వివేకచూడామణి"లో ఆయన యిచ్చిన 'ఆత్మదృష్టి' వివరణ ఏమిటో పరిశీలిద్దాం.

అనాత్మ చింతనం త్యక్త్వా కశ్మలం దుఃఖకారణమ్
చింత యాత్మానమానంద రూపం యన్ముక్తి కారణమ్ ॥ (380)

దుఃఖమునకు కారణమైనదీ, మోహరూపంతో మనల్ని దుఃఖంలోకి నెట్టునదీ అయిన అనాత్మ చింతన మానివేసి, ఆనంద స్వరూపమైన ఆత్మచింతన చేయుము. అది సాక్షాత్ ముక్తికి కారణమైనది.

మరి ఈ ఆత్మ అనేదేమిటో అదీ వివరించేడాయన.

స్వయం బ్రహ్మ, స్వయం విష్ణుః స్వయమింద్రః స్వయం శివః
స్వయం విశ్వమిదం, సర్వం స్వస్మాదన్యన్న కించన ॥ (389)



స్వయంగా ఆత్మయే బ్రహ్మ, ఆత్మయే విష్ణువు, ఆత్మయే ఇంద్రుడు, ఆత్మయే శివుడు. ఈ సమస్త విశ్వమును ఆత్మయే. ఆత్మ కన్న భిన్నమైనదదేదీ లేదు.

ఇదే విషయాన్ని గీతాకారుడిలా అంటాడు భగవద్గీత 4వ అధ్యాయం, 23వ శ్లోకంలో –

**గత సంగస్య ముక్తస్య జ్ఞానావస్థిత చేతసః**
**యజ్ఞాయాచరితః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥**

నశించు శరీరం మీద కన్నా, ఆత్మ మీద మనస్సు నిలిపిన వానికి, నశించువాటిపై శ్రద్ధ తొలగి, మమకారం తొలగి, తన కర్మలన్నింటినీ యజ్ఞరూపంగా మార్చి ఆచరించుచుండును. అట్టివాడికి కర్మలు, బంధకాలు కాకుండుటయే గాక పూర్వజన్మలకర్మ సమూహమంతా నశించిపోవును.

సచ్చిదానంద సద్గురుడైన ఆ శిర్డీసాయి సద్గురుని మనసా, వాచా, కర్మణా స్మరిస్తే కలిగే ఆనందం అంతా యింత కాదని, ఆయన కృపారస దృక్కులుంటే, ఈ జడప్రపంచాన్నే శాసించగల శక్తి వస్తుందని గ్రహించగలిగితే అప్పుడు, మనందరి జీవితాలు ధన్యమైనట్లే...

అందుకే, ఆయన పవిత్ర చరణాల మ్రోలవాలి, మన బ్రతుకులు తేజోవంతం చేసుకుందాం.

***జై సాయినాథా ! జై జై శిరిడీనాథా !***



*శ్రీ తిరుమలశెట్టి వెంకట సుబ్బారావుగారు, వ్యవస్థాపకులు, శ్రీషిరిడీసాయిమందిరం, కొవ్వాడ (తూర్పుగోదావరి జిల్లా) వారిచే ప్రచురింపబడిన –*

**– యం.పి.సాయినాథ్,** *ఫ్లాట్ నెం.32, సాయినగర్ కాలనీ, గాంధీనగర్, హైద్రాబాద్–80, ఫోన్ : 2753 4805*


*గత సంచిక తరువాత భాగం*



## నామజపం

సంగీత కీర్తనలు మనోలయానికి మూలమైనా, పలువురి దృష్టిని ఆకర్షించటం చేత, రేగేకు రాధాకృష్ణమాయికి అంతగా నచ్చలేదు. మనోలయానికి సరైన మార్గము జపము–నామజపమని వారు నిర్ణయాని కొచ్చారు.

"కొందరు శ్రీరామ, విఠల్ మొదలైన నామాలను జపిస్తారు. నాకు మాత్రం సాయి బాబాయే ప్రభువు – భగవానుడు. ఆ తండ్రి నామమే నాకు చాలును" అని రాధాకృష్ణమాయి రేగేతో చెప్పింది. రేగేకు ఆమె చెప్పింది నచ్చింది. అప్పటినుండి వారిరువురు సాయి నామ జపమే. చేసేవారు.



ఒకరోజు రేగేకు, సాయిబాబాకు నామ జప విషయమై ఇలా సంభాషణ జరిగింది.

సాయిబాబా .. ఉదయాన ఏమి చేస్తున్నావు?

రేగే .. జపము చేస్తున్నాను



సాయిబాబా .. ఏ నామ జపము?

రేగే .. నా దైవము యొక్క నామ జపము

సాయిబాబా .. నీ దైవమెవరు?

రేగే .. నీ వెరుగుదువు

సాయిబాబా .. మంచిది

దీనిని బట్టి సాయిబాబా రాధాకృష్ణమాయి మొదలు పెట్టిన నామ జపాన్ని అంగీకరించారనవచ్చు . ఆమె ఏకాంతంలో గుప్త మంత్రాన్ని సాధన చేసేది.

## సాయి సేవలో ఆయి

పాడుపడిన మశీదును ( ద్వారకామాయి) సాయి దర్బారుగా, సాయి సంస్థానంగా రాధాకృష్ణమాయి మార్చివేసింది. అందుకోసం ఆమె పడిన శ్రమను వర్ణించలేం. అసలు ఆయి బ్రతికేది కేవలం సాయిబాబాకు, సాయి భక్తులకు సేవ చేసేందుకే. ఆ సేవల పరిధికి పరిమితిలేదు. వీధులు ఊడ్చటం నుండి ఆధ్యాత్మిక రహస్యాల బోధన వరకు విస్తరించింది ఆ పరిధి.

## సాయి నడిచే మార్గాన్ని శుభ్రం చేయుటం :-

"ఆ రోజుల్లో సాయిబాబా లెండిబాగ్‌కు వెళ్ళే దారిని, అలాగే చావిడి దగ్గర, నెవాస్కర్ అనే సాయి భక్తుడు పరిశుభ్రం చేసేవాడు. ఆయన పనిని క్రమంగా నేను తీసు కొన్నాను. ఆయన మరణించిన తర్వాత ఆ పనినంతా నేనొక్కదాన్నే చేసేదానిని. గ్రామస్థులు రెండు వైపులా మలవిసర్జన చేస్తూ, అలాగే చిన్నపిల్లలను కూడా కూర్చోబెట్టేవారు. చెత్త పడేసేవారు. ఆ చెత్తను

మలాన్ని నెవాస్కర్‌గారి లాగే పూర్తిగా నేనే తీసివేసి మార్గాన్ని శుభ్రం చేసేదాన్ని” అని ఆమె తెలిపారు.

## మరణించిన నెవాస్కర్ తిట్టటం !

“నెవాస్కర్ భక్తిని ఏమని వర్ణించవచ్చు. ఆయన మరణించాడు.ఆయన అత్యంత భక్తితో చేసే ఈ చిమ్మటం పనిలో నేను ఎప్పుడైనా కొంచం లోపం చేస్తేచాలు, ఆరాత్రి నెవాస్కర్ నాకలలోకి వచ్చి చివాట్లు పెట్టేవాడు ” అని ఆమె చెప్పింది. నెవాస్కర్ మరణానంతరం, రాధాకృష్ణ మాయినే కాదు, పనిలో లోపం చేస్తే అబ్దుల్‌ను కూడా కలలో కన్పించి చివాట్లు పేట్టేవాడు.

## ద్వారకామాయి, ధుని :

సాయిబాబా కట్టెలను ధునిలో వేసేవారు. ఆమె ధునిలో సాంబ్రాణి వేయటం అనే కార్యక్రమాన్ని వామన్‌చేత మొదలు పెట్టించింది.

ప్రతిరోజు తప్పనిసరిగా ద్వారకామాయిని శుభ్రం చేసేది. పర్వదినాల్లోనేకాకుండా వారానికొక్కసారి ద్వారకామాయిని కడిగి పేడతో అలికేది. ఈ పనులను కొందరి భక్తుల సహాయంతో చేసేది లేదా స్వయంగానే చేసేది. సాయి బయటకు వెళ్లినప్పుడు, చావడికి వెళ్ళేరోజున ఈ పనులు చేసేది.

సాయిబాబా చావడిలో నిద్రించేరోజున ఆమే ద్వారకామాయి మశీదు మెట్లమీద అయిదు వత్తుల ప్రమిదలు పెట్టి, దీపాలు వెలిగించేది.

సాయిబాబాకు ఎవరో ఆకుపచ్చ జండాలు కర్రలతో సహా బహూకరించారు. సాఠేవాడనుండి సాయిబాబా లెండి తోటకు పోయే దారిలో రెండువైపులా దగ్గర దగ్గరగా గుంతలు త్రవ్వి అందులో జెండాలు పాతింది.





ఆమార్గం అప్పుడు చూచేందుకు చక్కగా తయారైంది.

చావడినుండి గురుస్థానంవరకు వీధిలో గుంటలు త్రవ్వి, వాటిలో చిన్న కమ్మీలు పెట్టి, వాటిమీద యినుపజల్లెడ ఏర్పాటు చేసింది. అలా తయారయిన ఆర్చీలమీద చెట్ల తీగెలు పెంచేది. ఆ దారిలో కొన్ని చోట్ల సున్నం కూడా వేసేది.


ఒకరోజు మధ్యాహ్నం సాయిబాబా లెండికి పోతుండగా చూసి, ఈ ఆర్చీలు సాయిబాబా నడిచే ఆమార్గంలో కూడా ఉంటే బాగుంటుందని ఆపనిని కూడా చేసింది. ఆ మొక్కలు, లతలు బాగా పెరిగి అల్లుకొని ఆ మార్గమంతా ఒక పందిరిలా తయారయింది. సాయి ఆ మార్గంలోనే లెండికి వెళ్ళేవారు.

ప్యాకింగుల్లో వచ్చిన చిన్న చిన్న అందమైన కాగితం ముక్కలతో పూలు చేసి, హారాలుగా చేసి, వాటిని చావడి మూలల్లో అందంగా అలంకరించేది.

రాధాకృష్ణమాయి సాయిబాబా చావడికి వెళ్లే సమయంలో అందరికీ బొట్టు పెట్టేది.

## సాయిబాబాకు తాంబూలం :

“కొండ్యా కొన్ని కిళ్ళీలు సిద్ధంచేసేవాడు. సాయి వాటిలో కొన్నిటిని, మిగిలినవి భక్తులకు విసిరేవారు. కొంతకాలం తర్వాత రాధాకృష్ణమాయి వాటిని సిద్ధంచేసేది. అవి తిన్నాక బాగా ఎక్కువగా మంచినీరు తాగేవారు” బాబా అని తాత్యాకోతేపాటిల్ చెప్పారు.



## కళాత్మకంగా రూపొందిన చావడి ఉత్సవం :

చావడి ఉత్సవాన్ని దేవతలు సైతం చూచి ఆనందించే స్థితి రాధాకృష్ణమాయి నిర్వహణలో జరిగింది. ఆనాటి సాయంకాలం బాటను శుభ్రపరిచి, నీళ్లు చిలకరించి రంగు రంగుల ముగ్గులు వేసేవారు. సాయి నడిచే అంతటి మేరలో వస్త్రాలు పరచే వారు. చావడిపై కప్పును తెల్లని వస్త్రంతో చాందినీవలె చేసేవారు. రంగురంగుల రసబుడ్లను వ్రేలాడదీసేవారు. గోడలకు అద్దాలు, పటాలు అమర్చేవారు. పాదాలవరకు వ్రేలాడే తులసీమాలలు, పూలమాలలతో పాటు సువర్ణపతకంతో, బంగారు పచ్చలహారంతో, నొసట అందమైన తిలకంతో, తురాయి వున్న కిరీటంతో సాయి శోభాయమానంగా కన్పించేవారు. సాయి పకీరును సాయి మహారాజుగా తీర్చిదిద్దిన వైనం రాధాకృష్ణమాయిదే !

## షిరిడీలో ఆరతులు :

సాయి బాబాకు ప్రప్రధమంగా ఆరతి యిచ్చిన గౌరవం నూల్కర్‌కు దక్కింది. సాయి మహారాజ్‌కు ఉదయాన కాకడ హారతి, రాత్రి శేజ్ ఆరతి రాధాకృష్ణమాయి వల్లనే మొదలయ్యాయి. సాయి బాబాకు ఉన్నటువంటి విస్తృత ఆరాధనా వ్యవస్థ భారతదేశంలో ఏమహనీయునకు లేదని పాశ్చాత్యుడయిన ఆర్థర్ ఆస్‌బోర్న్ వ్రాశారు. ఆ ఏర్పాట్ల వెనుకనున్న అదృశ్యహస్తం రాధాకృష్ణమాయిదే.



## సాయి సంస్థాన నిర్వహణ :

సాయిబాబాకు దర్శింపవచ్చిన ధనిక భక్తులతో సాయిబాబాకు చేయవలసిన సేవలనుగూర్చి, సమకూర్చవలసిన సరంజామాను గూర్చి ఆమె తెలియజేసేది. కోటీశ్వరుడైన బూటీతో సహా ప్రతి ఒక్కరు ఆమె మాటను పాటించేవారు.

వామన్ నార్వేకర్ అనే లక్షాధికారితో సాయిబాబాకు వెండి దీపం సెమ్మెలు తెప్పించింది. నానాసాహెబ్ చందోర్కర్‌తో పెళ్ళి మొదలైన శుభకార్యాల్లో వాడే "చంద్రునితో వుండే తోటను" తెప్పించింది. "ఆ చంద్రుణ్ణి 'వెలిగించగానే' చల్లని ప్రకాశాన్ని విరచిమ్మాడు. ఆ దృశ్యాన్ని చూచినవారికి ఆహ్లాదం కలిగింది" అని కపర్దే వ్రాశారు.

ఆమె భక్తులతో ఆభరణాలు చేయించింది. వెండి గదలు, వెండి గొడుగులు, వెండి ఆరతి పళ్లాలు, రధము, వెండి పల్లకి, శ్యామకర్ణకు వెండికుచ్చులు మొదలైనవి సమకూర్చింది.

ఒకసారి సాయిబాబాకు ఆరోగ్యం బాగాలేకపోతే మధ్యాహ్నం పూట పాయసం తప్ప ఏమి తినేవారుకారు. షిర్డిలో చిక్కటిపాలు దొరకటం లేదు. అందుకని ఆమె నవసారిలో వున్న వామనరావుకు ఒక ఆవును కొని షిర్డీకి పంపమని వ్రాసింది. వామనరావువద్ద డబ్బులేదు. ఆయన తన చెల్లెలి బంగారు గొలుసు అమ్మి ఆవునుకొని, షిర్డి పంపారు.

సాయిపై వారికి అంతటి ప్రేమ.

(ఇంకా ఉంది)

# శ్రీసాయిబాబాను సేవించి తరించిన భక్తులు

## (బాబాసేవలో గడిపినవారు)

**ఆలూరు గోపాలరావు,** పొన్నూరు, సెల్ : 9948780696

శ్రీశిరిడీ సాయిబాబాను వారు దేహముతోయుండగా షిరిడీవాసులే కాక ఇతర ప్రాంతములనుండి కుల-మత రహితముగా, పురుష-స్త్రీ అనే తేడా లేకుండా పిల్లలు-పెద్దలనే తారతమ్యములు చూపకుండా ఎందరెందరొ ఆ అరువదిసంవత్సరములు శ్రీసాయి బాబాను దర్శించి ఇహపరసుఖములను పొందియుండిరి.

శ్రీసాయినాధుని సేవలో తరించినవారు కొందరైతే, బాబా సేవలు పొందినవారెందరో యున్నారు. బాబా పిలిపించుకున్నవారు కొందరు, బాబా లీలలకు ఆకర్షితులైనవారు మరికొందరు. దుఃఖనివృత్తికి, సుఖశాంతులు ఆశించి బాబాకుచేరిన వారెందరో. ఇహ-పరములువిడదీయని శ్రీసాయిబాబా విధానము బాబా సచ్చరిత్ర నిండానిండి యున్నా చెవికెక్కించుకున్న వారెందరు. శ్రీసాయి మార్గములో పయనించేవారెందరు. ఆ విషయం వారికే వదిలిపెట్టి శ్రీసాయిబాబా సేవలో తరించిన భక్తుల గురించి తెలుసుకుందాము.

ముందుగా బాబాను సేవించినవారు.

**1. అబ్దుల్ :-** నాందేడునివాసి ఇతను చిన్నతనము నుండి నాందేడ్‌లోని అమరుద్దీన్ అనేసాధువును సేవిస్తూయుండేవాడు. 1889లో శ్రీసాయిబాబా ఈ అమరుద్దీన్ సాధువుకు స్వప్నదర్శన మిచ్చి అతనిచేతిలో రెండుమామిడిపండ్లు ఉంచి "నీ దగ్గర యుండే అబ్దుల్‌ను నా దగ్గరకు పంపవలసినది" అని చెప్పగా



అప్పటికి 20 సంవత్సరములవయస్సులోనే యున్న అబ్దుల్‌ను అమరుద్దిన్ బాబా వద్దకు షిరిడీ పంపించాడు.

అతను షిరిడీవచ్చి బాబాను దర్శించగానే "నా కాకి" వచ్చింది అని బాబా అబ్దుల్‌ను అనుచు "నీవు షిరిడీలోనే యుండి నా సేవను చేస్తూవుండుము" అని బాబా అబ్దుల్‌ను ఆదేశించారు. బాబా ఆజ్ఞను ఆమోదించి అబ్దుల్ బాబాను సేవించటము ప్రారంభించాడు.

ఇతను ప్రతిరోజు మసీదు, బాబా సంచరించు వీధులు మొదలగు ప్రదేశములను చిమ్మి శుభ్రము చేసెడినాడు. ధునిలో కట్టెలు వేస్తూవుండేవాడు. శ్రీసాయిబాబా లెండి తోటకు వెళ్ళునప్పుడు అబ్దుల్‌కూడ బాబా వెంటవెళ్ళెడివాడు. 1890 ప్రాంతములో ఒక గుంటలో నందదీపము ప్రారంభించిరి బాబా. ఆ దీపమునకు నాలుగు ప్రక్కల గుడ్డ పీలికలు కట్టి పైన రేకుడబ్బా కప్పబడేది. బాబా లెండికి వెళ్ళినప్పుడు ఆ దీపము వెనుక కూర్చుండేవారు. ఆ సమయమున ఈ అబ్దుల్ రెండుకుండల నిండా నీటితో బాబా దగ్గరపెట్టేవాడు. బాబా ఆ నీటిని చుట్టూచల్లేవారు. ఆ సమయములో బాబా వెంట అబ్దుల్ తప్ప మరెవరు యుండేవారు కారు.

రోజు మార్చి రోజు బాబాతో ఇతను కూడా చావడిలో పడుకునేవాడు. బాబాధరించు వస్త్రములను అబ్దుల్ ప్రతిరోజు శుభ్రపరిచేవాడు. అబ్దుల్‌ను బాబా తిట్టేవారు, కొట్టేవారుకూడ. అబ్దుల్‌ను బాబా భోజనము తక్కువ తినమని నిద్రతో కాలము వ్యర్థ పుచ్చవద్దని చెప్పినారు. అబ్దుల్ భిక్షచేసి జీవించాడు. బాబా దేహము చాలించేముందు అబ్దుల్లాను రమ్మని బాబాకబురు చేసినారు. కాని అబ్దుల్లా వెంటనే రాలేదు. అతను వచ్చేటప్పటికి బాబా దేహమును

చాలించగా తన దురదృష్టమునకు దుఃఖించాడు అబ్దుల్.

బాబా దేహానంతరము కూడ యితను షిరిడీలోనే సమాధి మందిరములో యుండి బాబా సేవలో గడిపినాడు. బాబాకు అభిషేకము చేయుచు నైవేద్యము పెట్టి దానిని తన ఆహారముగా స్వీకరించినాడు. ఇలా తన జీవితము బాబా సేవలో గడిపిన మరి యొక వ్యక్తి లేరని చెప్పవచ్చు.

**2.మాధవ ఫస్లే :-** ఇతను కూడ బాబా సేవచేసేవాడు. మసీదును శుభ్రము చేసేవాడు. బాబా చావడిలో నిద్రించిన మరుసటి రోజు ఉదయం ఇతను మసీదు శుభ్రము చేసి, నీళ్ళను అచట బక్కెట్లతో పెట్టి చావడికి వెళ్ళి శ్రీసాయి బాబాకు చెప్పేవాడు. అప్పుడు బాబా చావడి నుండి మసీదుకు వచ్చి అచటపెట్టి యుంచిన నీటితో ముఖము కాళ్లు చేతులు కడుగుకొని ధుని దగ్గర కూర్చొనేవారు. అచట పనులను మాధవ ఫస్లేచేస్తూ బాబా సేవలో యుండేవాడు.

**3.కొండాజి, బాగొజి, తుకారాం :-** ఈ ముగ్గురు బాబాను సేవించినవారే. మసీదు మరామతుచేసేవారు. తుకారాం రోజు మసీదు చిమ్ముతు- పాత్రలను తోముతూ, శ్రీసాయిబాబా స్నానానికి వేడి నీళ్ళు పెట్టిడివాడు.

**4. కాశీరాం షింపే :-** శ్రీసాయిబాబా షిరిడీ వచ్చిన మొదటిరోజులలో యితను బాబాకు ఆకు పచ్చకఫ్నీ, టోపి యిచ్చాడు. బాబా వీటిని కొద్ది రోజులు ధరించారు. తరువాత వాటిని తన దగ్గర యుండే మూటలోవుంచుకున్నారు. బాబా దేహత్యాగము తరువాత వీటిని సమాధిలో బాబా తల క్రింద ఉంచబడినవి. బాబా ఇవి తప్ప ఎల్లప్పుడు తెల్లని వస్త్రములే ధరించేవారు.



కాశీరాం బాబాకు చిలుముగొట్టము, పొగాకు, ధునిలో వేయుకట్టెలు ఇస్తూ యుండేవారు. బాబా ఇతని నుంచి కొత్త కఫ్నీ తెప్పించి తొడుగుకునుచుండెడివారు. పాతది ధునిలో వేసేవారు. బాబా ఈ కాశీరాం షింపేనుండి పైస, రెండు పైసలు తీసుకుంటూ యుండేవారు. బాబాను సేవించిన భక్తుడు కాశీరాం షింపే. యితనితో కలిసి అప్పాజోగ్లేకూడా బాబాసేవలో పాల్గొనేవాడు.

**5. బయాజీ బాయి :-** శ్రీసాయిబాబా షిరిడీ వచ్చిన మొదటిరోజులలో ఈమె రొట్టె, కూర తయారుచేసి మధ్యాహ్నం 12గం॥ల సమయంలో బాబా ఎక్కడయున్నా వెతికి బాబాకోసం బ్రతిమిలాడుచు ఆ ఆహారమును తినిపించేది. ఇలా కొంతకాలము బాబాను సేవించిన భక్తురాలు బయాజీబాయి. అటు తరువాత కాలములో బాబా భిక్షాటన ప్రారంభించిన తరువాత బాబాకు యీమె కూడా భిక్షపెట్టేది.

**6.వామన్‌తాత్యా :-** శ్రీసాయిబాబా మొదటిరోజులలో ప్రస్తుత సమాధిమందిర స్థానములో పూలతోటను మూడు సంవత్సరములు పెంచినారు. ఆ కాలములో వామన్‌తాత్యా అనే ఈ భక్తుడు ప్రతిరోజు ఆ చెట్లను నీరు పోయుటకు కాల్చని రెండు పచ్చికుండలు యిచ్చేవాడు. బాబా ఆ కుండలతో బావినుంచి చేదిన నీటిని తెచ్చి ఈ పూలచెట్లకు పోసేవారు. ఈ విధముగా బాబాను సేవించిన భక్తుడు వామన్‌తాత్యా.

**7. లక్ష్మణభట్టు జోషి :-** ఇతను చిన్నతనమునుండి మసీదులో మాధవఫస్లేతో కలిసియుండేవాడు. రాత్రిసమయములో శ్రీసాయిబాబా వద్ద పాటలు పాడుచుండెడివాడు.

**8. షకారాంషిక్కే, నందుమార్వాడి, గణపతిరావు కోతే పాటిలు, బయాజీమామి, వామన్‌గోండ్‌కర్** అనే ఈ అయిదుగురి ఇండ్లవద్దనే బాబా భిక్షచేసేవారు. మొదటి 15 సంవత్సరాలు రోజు పలుసార్లు వీరి ఇండ్లకు వెళ్లి బాబా భిక్ష అడుగుచున్న వారు భిక్షపెట్టేవారు. అటు తరువాత చివరిదాకా ఈ ఐదుగురుయిండ్లలో బాబా భిక్ష స్వీకరించియుండిరి. ఈ విధముగా ఈ ఐదు కుటుంబములవారు బాబా సేవలో తరించి ధన్యులైనారు.

**9. తాత్యాసాహెబ్ నూల్కర్, మేఘశ్యాముడు, బాపూసాహెబ్ జోగ్:-** ఈ ముగ్గురు బాబా సముఖములో హారతులిచ్చి సేవలు చేసి తరించారు. సాయి విధానములో ఈ హారతులకు వున్న ప్రత్యేకత మరియే విధానమునకు లేదు.

బాబా సముఖములో ది.10-12-1910న చావడిలో హారతులు ప్రారంభమైనపుడు మొదటగా తాత్యాసాహెబ్‌నూల్కర్ చావడిలో శేజ్‌హారతి (రాత్రి), మరురోజు ఉదయం కాకాడహారతి యిచ్చి, ఈ హారతులకు అంకురార్పణచేశాడు. అతని తరువాత మేఘశ్యాముడు యిచ్చేవాడు. అతను చనిపోయినప్పటినుండి బాపూసాహెబ్ జోగ్ బాబా దేహముతో యుండగనే గాక అటుతరువాత కూడా సమాధిమందిరములో కూడా హారతులు యిచ్చియున్నాడు.

**10. లక్ష్మణ్‌మామ జోషి :-** బాబా దేహము చాలించిన మరురోజు ఉదయం కాకడహారతి బాబా నిర్జీవదేహమునకు బాబా కలలో చెప్పిన ప్రకారము యిచ్చి, ఈ హారతులు శాశ్వతముగా కొనసాగునట్లు దారివేశారు లక్ష్మణమామా జోషి.



**11. లక్ష్మణ్ కచేశ్వర్‌జాకడే :-** యితని నానుమామ పూజారి అని అంటారు. బాపూసాహెబ్ జోగ్ బాబాకు హారతులు యిచ్చేటప్పుడు యితను జోగ్ ప్రక్కనే యుండేవాడు. మసీదులో బాబాగారి పూజలో యితను సహాయపడేవాడు. వేపచెట్టుక్రింద ప్రతిష్ఠించబడిన పాదుకలకు ఇతను పూజారిగా యున్నాడు.

**12. సగుణమేరునాయక్ :-** ఇతను కూడ మసీదులో పనులు చూచేవాడు. అన్నం ధునిలో, కొలంబోలో వేసేవాడు. గురుస్థానములో నైవేద్యము, దీపము పెట్టేవాడు. శ్రీసాయిబాబాను గురించిన పుస్తకములను, చిత్రపటములను అమ్ముచు బాబా సేవ చేసేవాడు.

**13. కమలాకర్ దీక్షిత్ :-** యితను గురుస్థానములో బాబా పాదుకలకు పూజ చేసేవాడు.

**14. బాగోజి :-** 1910వ సంవత్సరములో ఒకబాలుడు కొలిమిలో పడకుండా బాబా రక్షించుటకు మసీదులోని ధునిలో చేయిపెట్టినప్పటినుండి బాగోజీ ఆ కాలినచేతికి ప్రతిరోజు ఉదయం 7 గం॥ల ప్రాంతంలో కాలిన గాయముపై నేయిపూసి దానిపై ఆకువేసి కట్టుకట్టేవాడు. ఇలా బాబా దేహముచాలించువరకు గాయముతగ్గినా తన సేవ కొనసాగించినాడు బాగోజి.

**15. నారాయణ తేలి :-** మసీదు వర్షముతో తడిసి నివాసయోగ్యము కాని సమయములో ది.10-12-1909న బాబాను చావడిలోనికి వెళ్లి పడుకొనమని చెప్పిన బాబా వెళ్ళనందుకు ఈ నారాయణతేలి బాబాను ఎత్తుకొని తీసుకొని వెళ్లి చావడిలో దించినాడు.

**16. నానాసాహెబ్ డెంగ్లే :-** బాబా పరుండుటకు నాలుగుమూరల పొడవు,

జానెడు మాత్రమే వెడల్పుగల ఒక కర్రబల్లను యితను యివ్వగా బాబా దీనిని మసీదువెన్నుపట్టెకు కట్టి కొంతకాలము పరుండిరి.

యిప్పుడు సాయిబాబా చరిత్రలో ప్రముఖ వ్యక్తులు పాల్గొన్న సాయి సేవ తెలుసుకుందాము.

**17. భక్తమహల్సాపతి :–** 1858లో బాబా రెండవసారి షిరిడీ వచ్చినప్పుడు 'ఆవో సాయి...' అని ఆహ్వానించి ఏ పేరులేనివారికి 'సాయి' అనే నామము పెట్టినవాడు. బాబాతోటే యితను రాత్రులందు మసీదులో పడుకునేవాడు. బాబాను గంధాక్షతలతో పూజించిన భక్తుడీతడు. బాబా షిరిడీనుంచి వెళ్లిపోతుంటే రూయిగ్రామము దగ్గర యున్న బాబాను వెతికి షిరిడీ తీసికొనివచ్చినదీ మహల్సాపతి. సాయిబాబా అనుగ్రహమునకు పాత్రుడైన సద్భక్తుడు మహల్సాపతి.

**18.రఘువీరభాస్కర్ పురందరే :–**బాబా వారిస్తున్నా పల్లకి ఉంచుటకు మసీదుప్రక్కన షెడ్ నిర్మించినాడితడు.

**19. రావుబహద్దూర్ మోరేశ్వర్‌ప్రధాన్ :–** బాబాను సేవించిన అంకిత భక్తుడితడు. లెండితోటను రూ.1500/–లు కొని సాయిసంస్థానమునకు యిచ్చినాడు.

**20. నానా సాహెబ్ శంకర్ నిమోన్‌కర్ :–** శ్రీసాయిబాబా దేహము చాలించుటకు ముందు మూడు సంవత్సరముల కాలము బాబాకు వచ్చే దక్షిణలు మొదలగు ధనమును బాబా నిమోన్‌కర్‌వద్ద యుంచుచుండి అవసరము వచ్చినప్పుడు అతని వద్దనుంచి తీసుకొని ఖర్చుచేయుచుండెను. ఒక విధముగా ఇతను బాబా వద్ద కోశాధికారిగా యున్నాడన్నమాట.



**21. లక్ష్మీబాయి షిండే :–** బాబా ఒకసారి లక్ష్మీబాయి షిండేతో "ఓ లక్ష్మీ! నాకు ఆకలిగా యున్నది" అనగా ఆమె యింటికివెళ్లి కూరరొట్టె తయారుచేసుకొని తెచ్చి బాబాకు యిచ్చినది. అప్పటినుండి ఆమె ప్రతిరోజు అదే సమయంలో కూర, రొట్టె తయారుచేసుకొని తెచ్చి బాబాకు యిస్తూనే సేవచేసి యున్నది.

**22.తాత్యాకోతేపాటిలు :–** బాబా షిరిడీ వచ్చినప్పటికి ఇతను చిన్న పిల్లవాడు. బాబా భిక్ష స్వీకరించుటకు వీరి యింటికి వచ్చుచుండుటచే ఇతనికి బాబాతో అందరికన్నా చాలా చనువు ఏర్పడినది. ఇతను 14 సం॥లు, బాబా, మహల్సాపతితో కలిసి మసీదులో పడుకున్నాడు. షిరిడీలో జరిగే ఉత్సవములలోను, బాబాసేవలోను ఇతను చురుకుగా పాల్గొనుచుండెడివాడు. చావడి ఉత్సవములో బాబాప్రక్కన యుండి అన్నీ చూచేవాడు. బాబా సేవలో ఇతనికి ప్రత్యేకస్థానము యున్నది.

**23. నానాసాహెబ్ చందోర్కర్ : –** బాబా ఇతనిని తన దగ్గరకు కబురుచేసి పిలిపించుకున్నాడు. అబ్దుల్లా తరువాత వీరిని 1892లో పిలిపించుకొనుట జరిగినది. ఇతను రెవన్యూడిపార్టుమెంటులో పనిచేస్తూ ఎందరెందరికో బాబాను గురించి చెప్పి వారిని షిరిడీ వచ్చి బాబాను దర్శించుకొనునట్లు చేసిరి. అట్టివారిలో రెవన్యూ, పోలీస్, న్యాయశాఖ ఉన్నతోద్యోగులు కూడ యుండిరి. ఆ విధముగా సాయిబాబా లీలలను ప్రచారము చేసిన అంకితభక్తుడు ఇతడు. సాయి ఊధి ప్రాశస్త్యమును కూడా వీరి వలన బహిర్గతమగుట చూడవచ్చు. సాయిసేవకు అవసరమగు వస్తువులు సమకూర్చుటలోను, మసీదు మరమ్మతులలోను తన సేవలనందించి ధన్యుడైనవాడు నానాసాహెబ్ చందోర్కర్.

**24. దాసగణుమహారాజు :-** శ్రీసాయి ఆదేశముతో తన ఉద్యోగము విరమించుకొని తాను చెప్పు హరికథల సమయములో ఒక బాబా పటమును అందరికి ఎదురుగా పెట్టి కథమధ్యలో బాబాను గురించి చెప్పుచుండుటచే వివిధప్రాంతములను బాబాను దర్శించుభక్తులు ఎక్కువయైరి. మొదటగా బాబాను గురించి రచయిత ఇతనేయని చెప్పవచ్చు. బాబా హారతులలో యితను వ్రాసిన పాటలు మూడుయున్నవి. ఇతను వ్రాసిన స్తవనమంజరి భక్తులనాకట్టుకున్నది. 1914 నుండి శ్రీరామజన్మోత్సవము శ్రీహరికథచెప్పుట చేయుచుండిరి. ఇలా బాబాసేవలో తరించిన భక్తుడు దాసగణుమహారాజ్.

**25. ఉపాసనీమహారాజ్ :-** యితను బాబా అనుగ్రహమునకు పాత్రుడైనా బాబా నాలుగుసంవత్సరములు షిరిడీలో యుండలేకపోయినా, ఆధ్యాత్మిక మార్గములో మంచిస్థితినొందిన ఈతను శ్రీసాయిబాబా దేహానంతరము జరుపవలసిన కర్మకాండను నిర్వహించినాడు. కాశీ వెళ్లి బాబా పేర అభిషేకము, అన్నదానము చేయించినాడు. బాబా పాదుకలు 1912లో వేపచెట్టుక్రింద ప్రతిష్టించుటలో వీరు సూచనలనిచ్చుట చూడవచ్చు. మధ్యాహ్నఆరతిలో వీరు వ్రాసిన ఆరతి పాట చూడవచ్చు.

**26. రాధాకృష్ణమాయి :-** శ్రీసాయిసచ్చరిత్రలో గుర్తుంచుకొనవలసిన వ్యక్తి ఈమె అని చెప్పవచ్చు. తొమ్మిదిసంవత్సరములు మాత్రమే ఈమె షిరిడీలో యున్నప్పటికి ఆమె సేవ మరువరానిది. ఆ కాలములో ఎన్నో కార్యక్రమాలను ఈమె ప్రారంభించినది. శ్రీరామనవమి రోజు జరుగు కార్యక్రమాలు, నామసప్తాహకార్యక్రమము, అన్నదాన కార్యక్రమములు నిర్వహణ ఈమె పాత్రయే ప్రధానమైనది. ఆమె ఎప్పుడు బాబా సముఖములోనికి రాకపోయినా



బాబా సముఖములో జరుగు కార్యక్రమములు ఆమె కనుసన్నలలోనే జరిగేవి. మసీదు గోడలు వెల్ల వేయుట, మశీదు అలుకుట బాబా నడుచు వీధులు శుభ్రముచేయుట, బాబా లెండికి వెళ్లేదారిలో ఆర్చీలు అమర్చినీడగా తీగలు పాతించుట ఆమె చేసేది. అన్నిటికన్నా షిరిడీ సంస్థానము ఏర్పడుటకు అందుకు అవసరమగు సామాగ్రి సమకూర్చుటకు ఈమెయే కారకురాలు. ఆధ్యాత్మికోన్నతి చెందిన రాధాకృష్ణమాయి. ఆ మార్గములో ఈమె యింటినిబాబా ఆధ్యాత్మిక పాఠశాల చేశారంటె ఆమె సాధన ఎట్టిదో తెలియవలెను.

**27. అన్నాసాహెబ్ దభోల్కర్ (హేమాడ్‌పంత్) :-** సాయిమార్గము సాయిభక్తులు గుర్తునందు ఉంచుకొనవలసిన వ్యక్తి ఈ హేమాడ్‌పంతు. శ్రీసాయిబాబా జీవితచరిత్రను మరాఠీభాషలో 53 అధ్యాయములతో వ్రాసినాడు. బాబా అనుమతి, అనుగ్రహము, ఆశీస్సులలో వ్రాయబడిన శ్రీసాయిపవిత్ర చరిత్ర యిది. సచ్చరిత్రగా సాయి సంస్థానము ముద్రించినది. ఎంతమంది ఎన్ని సాయిచరిత్రలు వ్రాసిన దీనిని ప్రామాణికగ్రంథముగా భక్తులు గుర్తించియుండిరి.

**28. హరివినాయక సాఠే :-** షిరిడీలో శ్రీసాయిభక్తులు యుండుటకు మొదటగా ఒక భవనమును నిర్మించినవాడు సాఠే. శ్రీసాయి లీలలను తెలుపుటకు శ్రీసాయిప్రభ అను ఒక పత్రికను కూడ ప్రచురించాడు. చావడి ఉత్సవములో రాజదండమును పట్టుకొని నడిచేవారు.

**29. హరిసీతారామ్ దీక్షిత్ :-** సశిష్యునిగా, ఆధ్యాత్మిక మార్గములో

సాధకునిగా దీక్షిత్ శ్రీసాయిసచ్చరిత్రలోనిలిచారు. యితను కూడ భక్తులుండుటకు, తాను ఉండుటకు షిరిడీలో ఒక వాడను (భవనమును) నిర్మించుకున్నాడు. 1911లో సభామండపము నిర్మించినాడు.

**30. శ్రీరావుబహద్దూర్ గోపాలరావుబూటీ :–** శ్రీసాయిబాబా ఆదేశము అనుమతులతో షిరిడీలో ఒక వాడను నిర్మించగా అందులో శ్రీసాయిబాబా భౌతికదేహమును సమాధి చేయబడినది. ఇదే మనము ఇప్పుడు షిరిడీలో దర్శించు సమాధిమందిరము. బూటి ఎంత అదృష్టవంతుడో. ఈ బూటివాడలోని సమాధి నుండే బాబా సర్వప్రపంచములలోని తన భక్తులను పాలించుచున్నారు.

**31. మాధవరావు దేశ్‌పాండే (శ్యామా) :–** మొదటిలో బాబాను గుర్తించని శ్యామా, అటు తరువాత కాలములో తన జీవితమును బాబాసేవలో గడిపినాడు. బాబాకు భక్తులకు సంధానకర్తగా యుంటూ, షిరిడీ వచ్చు భక్తులతో సన్నిహితముగా యుంటు బాబా సేవ చేసినాడు. బాబా ప్రతినిధిగా భక్తుల యిండ్లకు పంపబడిన శ్యామానే బాబా తన ఊపిరిలో నిలుపుకున్న సాయిభక్తుడు శ్యామ.

ఇలా సాయిని సేవించిన భక్తులు అప్పుడే కాదు ఇప్పుడును ఎందరో యున్నారు. ఎవరి సేవ వారిదే. దీనికి కొలమానము కాదు. పదుగురకు తెలియ పనిలేదు. ఎవరైనా వారి జీవితములను ధన్యత చేసుకొను మార్గము శ్రీసాయిబాబాను త్రికరణశుద్ధిగా సేవించుటయే. పైవారిని మార్గదర్శకులుగా మన జీవితములను సార్థకపరచుకుందాము.



*భక్తుల అనుభవాలు*

# బాబా దర్శనం

వికాస, భవాని నగర్, తిరుపతి

***శ్రీదివ్యాత్మ స్వరూపులకు బాబావారు నన్ను అనుగ్రహించి, ఆశీర్వదించి స్వానుభవాన్ని మీ ముందుంచటానికి నేను ఎంతో సంతోషపడుతున్నాను.***

తేది: 12-06-2007న గురువారము రోజున మధ్యాహ్నం 2.00 గం॥ ప్రాంతంలో బాబా పుస్తకం చదువుకుంటున్నాను. ఆ సమయంలో ఎవరో పిలిచారు. సామాన్యంగా ఇంటికి ఆ సమయంలో ఎవ్వరూ రారు. ఎవరా అని పుస్తకము చేతిలోనే పెట్టుకొని తలుపు దగ్గరకి వెళ్ళాను. తలుపుకి తాళం వేసివుంది. ఎవరో ఒక సాధువు వున్నారు. ఆరంజ్ కలర్ జుబ్బా, పంచె కట్టుకుని, ఆరంజ్‌కలర్ జోలె తగిలించుకుని వున్నారు. జడలు కట్టిన వెంట్రుకలతో తలుపు ముందు నిలబడివున్నారు. నేను కనబడగానే నన్ను చూశారు. నేను ఏమి అన్నట్లు చెయ్యి త్రిప్పి అడిగాను. ఎంటో మాట్లాడుతున్నారు. ఆ భాష నాకు అర్థం కాలేదు. వరండాలోకి వచ్చి 10 రూ॥ తీసుకెళ్ళియిచ్చాను. ఆ డబ్బులు జోలెలో వేసుకున్నారు. నాకు ఆలోచన వచ్చింది. గురువారము బాబానే ఇంటికి వచ్చారు అని, ఆయన కళ్ళు చూడాలని ప్రయత్నంచేశాను. ఆ కళ్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. ఒక రకమైనటువంటి కాంతివలె ప్రకాశిస్తున్నాయి. ఆ కళ్లల్లో కళ్లుపెట్టి చూడలేకపోయాను. ఒక సెకను ఆగి పాదాలు చూసాను, పాదనమస్కారం చేసుకుందామనుకున్నాను. కాని ధైర్యం చాలలేదు. భయంగా వుంది. వారు ఏదో భాష మాట్లాడుతూనే వున్నారు. అయితే నేను తలుపు తెరువలేదు. నేను తిరిగి వస్తూవుంటే "ఒక మామిడిపండు ఇవ్వు" అన్నారు. ఆ సందర్భంలో ఇంటిలో మామిడిపండ్లు లేవు. బాబాకు నైవేద్యంగా మూడు రోజుల క్రితం ఒక మామిడిపండు పెట్టాను. ఆ పండు తిందామని ఆ రోజే తీసుకెళ్లి వంటగదిలో

పెట్టాను. అది గుర్తుకు వచ్చి ఆ మామిడిపండు తీసికెళ్ళి ఇచ్చాను. అదికూడా జోలెలో వేసుకున్నారు. నేను ఇక అక్కడ వుండలేక లోపలికి వచ్చేశాను. 10 ని॥ల తరువాత బయటకెళ్లి విచారించాను. మేము అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో వుంటాము. క్రింద వాచ్‌మెన్‌ను అడిగితే అలాంటివాళ్లు ఎవరూ రాలేదు అని చెప్పాడు. ఇక్కడ వచ్చింది బాబానే ! సందేహం లేదు. ఎందుకంటే నేను నిత్యము ప్రార్థించుకుంటూ వుండేదాన్ని. నీ దర్శనం నాకు కావాలి. నీ అనుగ్రహం నాకు వుందా? లేదా ? అన్న నా ప్రార్థనని బాబావారు గ్రహించి ఈ విధంగా నాకు అనుగ్రహించి ఋజువు చేశారు. అక్కడ వచ్చింది బాబావారేనని సుస్పష్టంగా అర్థమైన తరువాత నిజంగా నా ఆనందానికి అవధులు లేకుండాపోయింది. ఇది నా జీవితంలో మరచిపోలేని దృశ్యం.

ఆ ఆలోచనతోనే అలా పడుకున్నాను. భగవంతుడు మనకు ఈ జన్మనిచ్చినందుకు, ఈ జన్మలోనే పాపకర్మలను తొలగించుకోవాలని, పాపపు పనులు చేయకుండా మంచి భావాలతో, ఆధ్యాత్మిక చింతనతో గడపాలని, ఇలా చేస్తే బాబా మనకు ఎల్లవేళలా తోడు నీడై వుంటారని భావించాను. ఇటువంటి ఆలోచనలతో 'సాయిదర్శన్' మాసపత్రికలో 'ఇంద్రియనిగ్రహమే ఆధ్యాత్మిక సాధన' అను సబ్జెక్ట్‌ను చదవటం జరిగింది. ఆ సమయంలో బాబా నాకు ఒక మంచి సంకల్పాన్ని ఇచ్చారు. బాబా ! అనుగ్రహం వున్నదని నిదర్శనం అడిగిన వెంటనే నా ప్రార్థనను మన్నించి నాకు స్వస్వరూపంతో నిదర్శనాన్ని చూపించారు. అటువంటి కరుణామయుడైన బాబాకు విశ్వాసంతో నా తుది శ్వాస వరకు సేవ చేయాలని భక్తి, జ్ఞాన, ధ్యాన మార్గంలో నడవాలని ఆలోచన మొదలైంది. అలా బాబాతో జీవించాలంటే మండల దినములు దీక్షమాల ధరించి, 'ఓర్పు, విశ్వాసం'తో వుండి, బ్రహ్మచర్యంతో వుంటూ మనసును బాబా ధ్యాసలో వుంచాలని బాబాను వేడుకోగా ఆయన అనుమతి లభించింది. ఏలా అంటారా? బాబా వారి దగ్గర చీటిలు వేసుకుని జవాబు చూసుకున్నాను. దీనికి భర్త అనుమతి అడగడం జిరిగింది. వారు ఒక్కటే



అన్నారు. బాబా ఏ విధంగా కఠోరదీక్షలు చేసి సేవ చేయమని ఎక్కడా చెప్పలేదు అని అన్నారు. అవును బాబా ఎప్పుడు ఇలా చెప్పలేదు. కాకపోతే మన ఇంద్రియాలను, అరిషడ్వర్గాలను నిగ్రహించుకోవాలంటే పరిపూర్ణమైన మనస్సును బాబాయందు నిలపాలని ఇది ఒక 'మనోయోగ సాధన'గా చేస్తే నిజమైన ప్రార్థన బాబాకు అందించి బాబా అనుగ్రహామునకు పాత్రులు కాగలము. ఇది బాబా ఆజ్ఞగా భావించాను.

29-07-2007 గురుపౌర్ణమి రోజున బాబాముందు కూర్చుని నీవే నాకు గురువు, దైవం కాబట్టి నీ సన్నిధానంలో నేను దీక్ష తీసుకుంటున్నాను. ఈ దీక్ష నేను కాదు చేయడం, దీక్ష ద్వారా నాలో వున్న ఆత్మని పరిశుద్ధం చేసుకోడానికే నీవే దారి చూపిస్తున్నావు. కాబట్టి ఎటువంటి అవరోధాలు జరుగకుండా భ్రమ భ్రాంతిలో నుంచి నన్ను దూరంగా వుంచి దీక్షను పూర్తిచేయవలసిన బాధ్యత నీదే బాబా ! అని ప్రార్థించి ఉదయాత్పూర్వం లేచి స్నానం చేసి, దీక్షావస్త్రాలు ధరించి, రుద్రాక్షలను ధరించి, ఒక పూట భోజనంతో నిత్యం బాబా గ్రంథపారాయణ చేసుకుంటూ, కీర్తనలు పాడుకుంటూ, ఆ నలుబది రోజులలో 21వ రోజు "సాయిసత్యవ్రతం' కూడా చేసుకుని అనేక రకాలుగా బాబా ధ్యాసలో జీవించాను. ఆ సమయంలో బాబా నాకు మంచి దివ్యవాణి వినిపిస్తూవచ్చారు. అనేక రకాలైన అనుభూతులను (స్వప్న దర్శనం ద్వారా) ప్రసాదించారు.

ఆ దినం నుంచి శరీరతత్త్వం మారింది. ఎలా అంటారా ! నేను చాలా అనారోగ్యంగా వుండేదాన్ని. మందులు వాడినా తగ్గేది కాదు. ప్రస్తుతం అనారోగ్యం కలిగినా నా కర్మలు తొలగిస్తున్నారు అని సంతోషంగా అనుభవించే శక్తిని బాబా నాకు ఇచ్చారు. మండలం రోజులు నేను పొందిన ఆత్మానందం, అనుభవాలు వ్రాతపూర్వకంగా వ్యక్తపరచలేకపోతున్నాను. బాబాను పూర్తిగా విశ్వసించినవారికి, మనసారా ప్రార్థించినవారికి బాబా కృపాకటాక్షాలు సదా వుంటుందని బాబా తత్త్వాన్ని మననం చేసుకున్నవారికి పరబ్రహ్మ స్వరూపుడైన సద్గురు సాయినాథుని

ఆశీస్సులు మనం ప్రత్యక్షంగా అనుభవించవచ్చు అన్న సత్యాలను గుర్తించగలిగాను.

ఈ భౌతిక శరీరంతో ఉన్నంతవరకు ప్రతిదినం దీక్షాకాలంలాగా వుండాలంటే వీలుకాదు. కాబట్టి సం॥లో వచ్చు గురుపౌర్ణమి నుండి మండలం రోజులు శరీరమును, మనస్సును పూర్తిగా బాబాకు అంకితం చేయడానికి దీక్ష తీసుకోవాలని సంల్పించాను. బాబా ఇచ్చినటువంటి ఈ సత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి కావలసిన శక్తిని, ఆత్మస్థైర్యమును సద్గురువు శక్తిలో ఐక్యం కావడానికి కావలసిన అర్హతను ప్రసాదించమని బాబాను మనసా వాచా కర్మణా ప్రార్థిస్తున్నాను.

అందరినీ ఇలా ప్రార్థనా చింతనతో జీవించాలని, ఈ శరీరంతో కలిసి వున్న జీవాత్మను కర్మబంధాల నుండి ప్రక్షాళన చేసుకోవాలని గురుశక్తితో (ఆత్మ) నిత్యం జీవించాలని కోరుకుంటూ

సర్వేజనా సుఖినోభవంతు

ఓం శాంతిః శాంతిః శాంతిః

## 2008కి స్వాగతం శాంతి సుఖాలు కలుగుగాక


**నూతన సంవత్సరములోనికి ప్రవేశించుచున్న ఈ శుభసందర్భములో 'శ్రీసాయిదర్శన్' పాఠకులకు, చందాదారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, భక్తులకు ఈ నూతన సంవత్సరం శుభము చేకూర్చుగాక ! శాంతిని, ప్రశాంతిని, సంపదను, ఐశ్వర్యమును, సుగుణమును, జ్ఞానమును, భక్తిని, సదాచారాలను ప్రసాదించుగాక !**

**లోకాః సమస్తాః సుఖినోభవంతు**

సదాసాయిసేవలో మీ

**రావూజీ**





# సాయినాథ ఉవాచ

సేకరణ - వ్యాఖ్యాత సాయిదాసానుదాసు
**సురేంద్రబాబు,** కోవూరు, నెల్లూరుజిల్లా

***(శ్రీసాయివాక్కులు బ్రహ్మవాక్కులు! శ్రీసాయి షిరిడీలో సశరీరులుగా మెలిగిన 60 సం॥రాలలో వారి వాచ అసంఖ్యాకమైన వాక్కులు వెలువడ్డాయి. వాటిలో ఆణిముత్యాల్లాంటి కొన్నింటిని ఏర్చి, సందర్భోచిత వ్యాఖ్యాన సహితంగా దిగువ ఇవ్వడం జరిగింది, అవధరించండి) (గత సంచిక తరువాయి భాగము)***

***(205) అరే, నీవికాం నిద్రపోతున్నావా? నీ పిల్లవాడికి మూర్ఛవస్తుంది. కానీ భయపడవలసిన అవసరంలేదు, రెండు రోజులలో తగ్గిపోతుంది.***

ఒక రోజు రాత్రి ఛోటూబాయి ప్రధాన్ కలలో బాబా కన్పించి పై విధంగా హెచ్చరించారు. ఆమె నిద్రలేచేప్పటికి పిల్లలందరూ కులాసాగా ఆడుకుంటున్నారు.ఎవరికీ రోగలక్షణాలేవీ కన్పించలేదు. అయినప్పటికి ఆమె పెద్ద పిల్లవానిని గమనిస్తూ గడిపింది.రెండు రోజులు పిల్లలకేమీకాలేదు. కానీ మూడవరోజున రెండవపిల్లవాడికి తీవ్రంగా మూర్ఛవచ్చింది.ఛోటూభాయి భయపడలేదు. భారం బాబాపై వేసి నిశ్చింతగా గడిపింది. రెండు రోజులకు పిల్లవాడు తిరిగీ ఆరోగ్యవంతుడుయ్యాడు.

***(206) లే, మీ నాన్న డబ్బుపోగొట్టుకున్నాడు. వెంటనే అతడికి డబ్బుపంపు !***

ఉద్ధవేశబువా ద్వారక యాత్రకు బయలుదేరి, బొంబాయిలో ఓడ

ఎక్కాడు, సాయంత్రంపూట డెక్ అంచున మాట్లాడుతూ, పొరబాటున తన పర్సుసముద్రంలో జారవిడుచుకున్నాడు. అందులో తన మొత్తం డబ్బు, టికెట్లు ఉన్నాయి. దిక్కులోచాక వెంటనే బాబాకు ఉత్తరం వ్రాస్తూ, తనకు సాయం అందించమని ప్రార్థించాడు. కానీ ఈ ఉత్తరం చేరకముందే మరుసటి రోజు ఉదయానికి టెలిగ్రాం మనియార్డరు ద్వారా అతనికి డబ్బు అందింది. ఇదెలా సాధ్యమయ్యిందో అతనికి అర్థంకాలేదు.

బువా పర్సుపోగొట్టుకొన్న రాత్రి అతనికొడుకు కలలో బాబా కన్పించి, "లే ! మీ నాన్న డబ్బుపోగొట్టుకున్నాడు. వెంటనే అతనికి డబ్బుపంపు" అన్నారు. అతను మేల్కొన్నాడు. కానీ తన తండ్రి డబ్బుపోగొట్టుకోవడం నిజమై ఉండదని తలచి తిరిగి నిద్రించాడు, కానీ బాబా మళ్లీ కనబడి, తన తండ్రి పోగొట్టుకున్నది నిజమేనని, వెంటనే టెలిగ్రాం మనియార్డరు ద్వారా డబ్బు పంపమని ఆదేశించాడు. ఈ సారి ఉద్ధవేశ్ కొడుకు అది నిజమేనని నమ్మివెంటనే డబ్బు పంపాడు.

***(207) నీ వేలి కురుపుకు "దేకామలి" రాయి, తగ్గిపోతుంది.***

బేలాపూరులో నున్న శాంతాబాయి అనుసాయిభక్తురాలి వ్రేలికి, కురుపొకటి లేచి బాధించసాగింది. ఆమె కలలో బాబా కన్పించి, " నీవేలికురుపుకు దేకామలి(మూలిక)రాయి. తగ్గిపోతుంది !" అని చెప్పారు. ఆమె ఆ మూలిక సాది కురుపుకు పట్టించింది. రెండు మూడు రోజులలో కురుపుమానిపోయింది. ఈ విషయం ఆమె సాయి భక్తుడైన దీక్షిత్‌కు ఉత్తరం ద్వారా తెలియపరచింది.



***(208) నీవు గోవర్ధనదాసు ఇంటికి వెళ్లావా? అతని తల్లిచనిపోయింది. వెళ్లిపరామర్శించిరా !***

ఒక సారి శ్యామాకలలో బాబా కన్పించి పై విధంగా చెప్పారు, వెంటనే శ్యామా తన స్నేహితుడైన గోవర్ధనదాసు ఇంటికివెళ్లాడు. అతని తల్లి అంతకుముందురోజే చనిపోయింది. శ్యామా తన సానుభూతిని తెలిపి, పరామర్శించి, తిరిగి వచ్చాడు.

***(209) నీ ఊదీపొట్లం బయటచెత్తకుండీలో ఉంది. వెళ్ళి తెచ్చుకో !***

బాబా స్వహస్తాలతో యిచ్చిన ఊదీ శ్యామా దగ్గరుండేవి. శ్యామా దానిని భద్రంగా పొట్లం కట్టి పూజాగదిలో బాబా పటం ముందుంచి, పూజించుకొనేవాడు. ఒక సారి ఏదోపనిపై బయట ఊరువెళ్లిఉన్నప్పుడు, బాబా అతని కలలో కన్పించి, "నీ ఊదీ పొట్లం బయట చెత్తకుండీలో ఉంది. అని చెప్పారు. శ్యామా కలతచెంది, వెంటనే శిరిడీ వచ్చి తన పూజాగది కెళ్లిగాలించాడు, అక్కడ ఊదీపొట్లంలేదు. ఇల్లు శుభ్రంచేస్తూ, ఈపొట్లాన్ని, చెత్తక్రింద జమకట్టి,చిమ్మిచెత్త కుండీలో పోశారు. శ్యామా చెత్తకుండీలోని, పొట్లాన్ని తెచ్చుకున్నాడు.

***(210) రెండురోజుల్లో నీవు వచ్చి, నన్ను విడిపించకపోతే, నా కాలుచెదలు తినేస్తాయి!***

హోర్దాకుచెందిన సాధూభాయ్యా 1937లో నిర్యాణంచెందాడు. అతనికి బాబా పంపిన ఫోటో, అతని పూర్వీకుల గ్రామమైన బామిక్‌గావ్‌లో ఆలనాపాలన లేక ఒక మూలపడి ఉంది. ఒక రోజుసాధూభాయ్యా రెండవ

కుమారుడైన లక్ష్మణరావు కలలో బాబా కన్పించి,“నేను ఫోటో రూపంలో మీ ఇంటికొచ్చాను.కానీ నీవు నన్ను అలక్ష్యంచేస్తున్నావు. రెండు రోజులలో నీవు వచ్చి నన్ను విడిపించకుంటే, నాకాలుచెదలు తినేస్తాయి” అన్నారు. లక్ష్మణరావుకు ఈ మాటలు అర్థంకాలేదు. మామూలుగాకోర్టుకు వెళ్లాడే కానీ, పనిచెయ్యలేకపోయాడు. మాటిమాటికి బాబా మాటలే గుర్తుకురాసాగాయి. మరుసట రోజు రాత్రికూడ బాబా కలలో కన్పించి పై విధంగానే హెచ్చరించారు. అప్పుడ తనికి, అకస్మాత్తుగా తన తండ్రి పూజిస్తున్న ఫోటో బామిక్‌గావ్‌లో ఉన్నట్లుగుర్తుకొచ్చింది. వెంటనే ఆ గ్రామంవెళ్లి పాడుబడ్డ ఇంటి తలుపులు తెరిచాడు. గోడకు తగిలించి ఉన్న బాబా ఫోటో యొక్క ప్రేము అంతాచెదలు తినేశాయి.కొన్ని బాబా పాదాల దగ్గరకు వ్యాపిస్తున్నాయి. లక్ష్మణరావు బాధపడి, ఫోటోను శుభ్రంచేసి, దానికి కొత్త ప్రేము కట్టించి, తన యింట్లో ప్రతిష్టించాడు.

### (211) అమా! “నా పాదాలకు పసుపు కుంకుమలు పెట్టిపూజించు” !
### (212) ఆ తల్లి నా పాదాలు కోసి తీసుకెళ్తుంది !

ఒకరోజు ఛోటూబాయి ప్రధాన్ కలలో బాబా కన్పించి, “అమ్మా ! నా పాదాలకు పసుపు, కుంకుమపెట్టి పూజించుకో” అన్నారు. ఆమె ఈ కలవిషయం నానాసాహెబ్ చందోర్కర్‌కు చెప్పింది. నానా ఆమెను, బాబా వెండిపాదుకలు చెయ్యించి పూజించుకొమ్మని సలహాయిచ్చాడు. నానా సలహామేరకు, ఆమె వెండిపాదుకలు చేయించి, శిరిడీ తీసుకవెళ్లింది.బాబా ఒకచోట శ్రీకృష్ణునివలె ఒంటకాలుపై నిలబడి ఉన్నారు. ఛోటూబాయి పాదుకలు తీసికొని బాబాను సమీపించి, పాదుకలను వారి ముందుంచింది. బాబా ఆ పాదుకలలో తమ పాదాలుంచి, పవిత్రం చేసి, వంగి, వాటిని



తీసికొని ఆమెకందించారు. ఆమెవాటిని కళ్లకద్దుకొని, తీసుకెళ్తున్నప్పుడు, బాబా ప్రక్కనే ఉన్నకాకతో “ఆ తల్లి నాపాదాలు కోసితీసుకెళ్తూంది” అన్నారు. దీనిని బట్టి బాబా పాదుకలకు, వారి పాదాలకు తేడాలేదని అర్థమౌతుంది.

### (213) నీ కుమారుడు మూలానక్షత్రంలో పుట్టినందువల్లే, నేనువాడిని తీసుకెళ్లాను !

దామోదర్ రాస్నేకుమారుడు దౌలత్‌షాకు, వివాహమయ్యింది. వివాహమైన సంవత్సరంలోగా ఒక మగపిల్లవాడు పుట్టి, చిన్నవయస్సులోనే మృతిచెందాడు. దౌలత్‌షా వ్యధచెంది, బాబా ఫోటో ముందుకుచూసి, దీర్ఘాయువు కల్గిన పుత్రుని ప్రసాదించమని ఆర్తిగా ప్రార్థించాడు. ఆ రోజురాత్రి బాబా కలలో కన్పించి, “నీ కుమారుడు మూలనక్షత్రంలో పుట్టిన నందువల్లే నేను వాడిని తీసుకెళ్లాను. నీకు త్వరలో దీర్ఘాయువు కలిగిన పుత్రుణ్ణి ప్రసాదిస్తాను” అన్నారు.దౌలత్‌షా సంతోషించాడు.కానీ బాబా మాటలలోని నిజాన్ని తెలుసుకోవాలనే కుతూహలంతో, చనిపోయిన వాని జన్మకుండలిని తెప్పించి, పరిశీలించాడు. వాడు మూలానక్షత్రంలో పుట్టినట్లు తెలుసుకొని, ఆశ్చర్యపోయాడు. తర్వాత అతనిని బాబా దయవలన దీర్ఘాయువు కల్గిన కుమారుడు జన్మించాడు.

### (214) నాకు ముట్టవలసిన దక్షిణ ఉన్న కాంపస్ పెట్టె, బీరువాక్రింద ఉంది. దానిని నాకుపంపు.

1914లో స్వామి శరణానంద, రాధాకృష్ణ ఆయీ ఇంట్లో ఉన్నప్పుడు,

బాబాకు యివ్వదలచి, కొన్ని నాణాలను పాతకాంపస్ పెట్టిలో ఉంచి, ఆ పెట్టెను బీరువాక్రింద దాచాడు. తర్వాత ఈ విషయం మరచిపోయాడు. ఇంటికి వెళ్లిపోయాడు. బాబా, రాధాకృష్ణ ఆయీ కలలో కన్పించి, తమకుముట్టివలసిన పైకం ఉన్న కాంపస్ పెట్టి, బీరువాక్రింద ఉందని, దానిని పంపమని, ఆదేశించారు. ఆమె బీరువాక్రింద ఉన్నపెట్టెను తీసిబాబాకు పంపింది.

***(215) స్నానాలగదిలోని గూటిలో దక్షణప్యాకెట్టు ఉంది, నీ భర్తకు చెప్పు!***

ఒక భక్తుడు బాబాకు కొంతపైకం దక్షిణగా సమర్పించ దలచి, దానినొక ప్యాకెట్టుగా చేసి, జేబులో ఉంచుకొని, శిరిడీవెళ్లాడు. బాబాను దర్శించాడు. బాబా శిరస్సు వెనుక కాంతి చక్రం ప్రకాశిస్తూండటం గమనించి పరవశంచెందాడు. ఆ భక్తిపరవశ్యంతోనే, బాబాను తృప్తిగా దర్శించి, ఇంటికి వచ్చాడు, ఇల్లుచేరి బాబా ధ్యానంలోనే స్నానం చేశాడు. స్నానం చేసేటప్పుడు, జేబులో నున్న దక్షిణప్యాకెట్టు గూటిలో పెట్టాడు. తర్వాత భోంచేసి నిద్రపోయాడు. ఆ రాత్రి ఆ భక్తుని భార్య కలలో బాబా కన్పించి, “స్నానాల గదిలోని గూటిలో దక్షిణప్యాకెట్టు ఉంది. నీ భర్తకు గుర్తుచెయ్యి” అన్నారు. మరుసటి ఉదయం ఆమె తన భర్తకు కల విషయం చెప్పింది. బాబాకు దక్షిణ యివ్వడం మరచిపోయినందుకు నొచ్చుకుని, ఆప్యాకెట్టు తీసికొని, పోస్టాఫీసుకెళ్లి, మనియార్డరు ద్వారా ఆ డబ్బు బాబాకు పంపాడు.

***(216) అమ్మా ! నీవు పంపిన గులాబీమాల ప్రేమతో నిండివుంది. అలాగే నన్ను అలంకరిస్తూంది. నీకు మంచి జరుగుతుంది!***

వినాయక్ శంకర్ గిరిధర్ తన స్నేహితులతో కలిసి, శిరిడీ వెళుతున్నప్పుడు, అతని భార్య గులాబీలలో మాలనుకట్టి, బాబాను సమర్పించమని అతనితో పంపింది. గిరిధర్ బాబాను దర్శించి, గులాబీమాలను వారి మెడలో అలంకరించాడు. బాబా ఆమాలను, అతని భార్య పంపిన ప్రేమమాలగా అభివర్ణించాడు. ఆ రాత్రి గిరిధర్ భార్యకలలో కన్పించి, పై విధంగా చెప్పారు. □



## సాయిస్మరణ

**పర్వతం రేవతీప్రసాద్,** ప్లాట్‌నెం. 115, డిఫెన్స్‌కాలనీ, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500 094

సాయీ సాయీ యని స్మరించితె చాలురా ।
ఒక్కసారి ఆర్తితో పిలిచితే పలికేనురా ।
సాయంటే సర్వాంతర్యామియని తెలియరా ।
సాయం చేసేవారిలో సాయే ఉంటాడురా । - సాయే ఉంటాడురా । ॥ సాయీ ॥

తరాలన్ని తరలినా, యుగాలన్ని దొరలినా ।
సాయి చేసిన బోధ లోకానికి ఉద్బోధ ।
శరణన్నవారికి సాయి సొంతము ।
సాయి మందిరములోన కులమతాలు అంతము । -కులమతాలు అంతము । ॥ సాయీ ॥

ముప్పులన్ని తొలగించి, తప్పులన్ని సవరించి ।
ఆనందం కలిగించే ఆహ్లాదచరితుడు ।
సాయినామమే సకలార్ధసాధనం ।
సాయిరూపమే పరమార్ధమార్గం । - పరమార్థమార్గము - ॥ సాయీ ॥
□

# మకర సంక్రాంతి



**'వచ్చి పోవమ్మ మా యింటి పజ్జకేవు**
**పరమ కళ్యాణి ! మా తల్లి ! పౌష్యలక్ష్మి'**

అని ప్రతి ఆంధ్రుడు వనిత సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించును. మన మాచరించు పండుగలలో సంక్రాంతి ఒకటి. ఇది పుష్యమాసములో అనగా ఈ నెలలో వచ్చును. ఈ మాసములోనే పంటలు పండి ఇండ్లకు వచ్చును. కావున ప్రజలు చాలా ఉత్సాహముతో ఈ పండుగను ఆచరించెదరు.

మన సంవత్సరములో ఆరు మాసములు సూర్యుడు దక్షిణాయణములో, తక్కిన ఆరుమాసములు ఉత్తరాయణములో సంచరించును. దేవతలకు దక్షిణాయణములో నున్నప్పుడు రాత్రిగా, ఉత్తరాయణములో నున్నప్పుడు పగలుగా ఉండును. ఈ కాలము పుణ్యకాలమని యిందు మరణించువారు స్వర్గలోకమును చేరుదురని మన పెద్దలు చెప్పినారు. అందుచే భీష్ముడు ఉత్తరాయణకాలము వచ్చువరకు తన ప్రాణములను నిల్పుకొని యుండెనని తెలియుచున్నది.



**భోగి పండుగ :** ఈనాడు ప్రతియింటి ముంగిట మంటలు వేయుదురు. పనికిరాని వస్తువులను వేసి భోగిపీడ విరుడుడైనదని సంతోషించెదరు.
**మకరసంక్రాంతి :** స్త్రీలు తమ ముత్తైదువతనమును రక్షించుకొనుటకై సువాసనా ద్రవ్యములను దానము చేయుదురు. పురుషులు తమ పితరుల స్వర్గలోకప్రాప్తికి తర్పణము విడిచెదరు. కొన్ని ప్రాంతములలో స్త్రీలు నువ్వులను చక్కరపాకముతో కలిపి పూవులవలె





తీర్చి ఇంటికి వచ్చిన వారికందరికి పంచెదరు. "తీపి తిని ఈ సంవత్సమంతయు తీయగా మాటలాడు" అని అందురు.

**కనుమపండుగ :** ఇది పూర్తిగా కర్షకుల పండుగ. పశువులను కడిగి కుంకములతో అలంకరించెదరు. తమ పనిముట్లను పూజింతురు. ఈ కనుమ పండుగరోజున కర్షకులు సుఖసంతోషాలతో ఉండెదరు. బ్రాహ్మణులు సంక్రాంతినాడు సంక్రాంతి పురుషుని గురించియు, నతని వాహనమును గురించియు పవిత్ర స్థలములందు పంచాంగమును పఠించి వివరించుదురు.



ఈ పండుగ వింతశోభలతో వెలుగునది ముఖ్యముగా గ్రామములందే. సూర్యుడు ధనుర్లగ్నమున ప్రవేశించిన నాటినుండియు ప్రజలు దేవతారాధన ప్రారంభింతురు. ధనుర్మాసమున ఆడపిల్లలు రకరకములైన ముగ్గులందు గొబ్బిళ్ళు పెట్టి పాటలు పాడి ఆనందించెదరు. "గొబ్బియలో తుమ్మెద తుమ్మెద నల్లతుమ్మెద..." అనుచు లయబద్ధముగా పాడుదురు. కన్నెముత్తైదువలీ పండుగనాడు వేకువనే మేలుకొని తలలునంటుకొని కొత్తదుస్తులు ధరించి బొమ్మల కొలువు తీర్చి, పులగము తయారుచేసి నివేదించి పిదప ఆరగించి ఇంటివాకిళ్ళయందు కళకళలాడుచు నిలిచియుందురు.

సంక్రాంతిపండుగ ఒంటరిగ రాదు. చెలియలను వెంటనిడుకొని వచ్చిన రాకుమార్తెను బోలివచ్చినట్లు, సంక్రాంతి ముందు భోగిని వెనుక కనుమను వెంట నిడుకొనివచ్చును.

# సారభారమ్ముల సాయి

***బి.రామయ్య,*** 1/535-ఎ, అమినేనివీధి, మదనపల్లి (పి.ఒ.) చిత్తూరుజిల్లా-517325



సాయీ - సాయీ - సాయీ ...
బాబా - బాబా - బాబా ...
సాయీ - సాయీ అనగా సారమెంతో నిండు.
బాబా - బాబా యనగ భావమెంతో మెండు.
సార భారమ్ముల సమ్మేళనము సాయి
కనలేకపోయేము - కష్టాలు పొందేము ॥ సాయి ॥
సారాలలో కెల్ల వేదాంతసారమై
భావాలకందని భవుడు సాయి
సాకారుడై నొప్పె యిలజనుల తరియింప
సకలము తానైన సచ్చిదానందుండు
మనల బ్రోచుచుండ మఱియేల చింత ॥ సాయి ॥
సాయి ప్రేమతత్త్వం - తఱుగ దెల్లప్పుడు
సాయి నామస్మరణ - సరిదిద్దు మన బ్రతుకు
సాయినామామృతం - అతి మధురపానమ్ము
తనివి తీరా గ్రోలి - తన్మత్తులో మునిగి
సచ్చిదానందుని - తనలోనె గనుమా ॥ సాయి ॥
కడలి కెన్నో అలలు - కలవు సుడిగుండాలు
కడలిలాంటి బ్రతుకు - కలవు సుఖదుఃఖాలు
సంసార కడలిలో సాగేటి నావికా
కలత చెందనేల - కరుణామయుడుండ
అన్యధా శరణమ్ము - శ్రీసాయి చరణమ్ము ॥ సాయి ॥
భక్తి భావమ్మనే గట్టి బోటు నెక్కి
సాయి నామస్మరణ - చుక్కాని చేబట్టి
శ్రీసాయిపాదాల శరణం జొచ్చిన చాలు
తరియించు మన జన్మ మఱు జన్మ లేదురా
తనువు మఱిచిచూడ - తత్త్వమఱయ ॥ సాయి ॥



ఓం గణేశాయ నమః

# అష్టగణపతి క్షేత్రములు

*(గత సంచిక తరువాయి భాగము)*

## 4. శ్రీవరద వినాయక్ - మాడ్ (మహాడ్)



రుక్మాంగదుడను రాజు వేటకై వెళ్లి, అలసిపోయి దప్పికగొని దాహము తీర్చుకొనుటకై వాచక్నవి అనే ముని ఆశ్రమమునకు వెళ్లెను. మునీశ్వరుడు స్నానమునకు పోవుచు, రాజును తన ఆశ్రమములో కూర్చొనుమని చెప్పెను. ఇంతలో మునిపత్ని ముకుంద, అతనిని చూచి మోహావమున మునింగెను. రుక్మాంగదుడు మహా శీలవంతుడు, ఇంద్రియనిగ్రహము కలవాడు. ఆమె కోర్కెను తిరస్కరించెను. ఆమె కోపించి, అతనిని కుష్ఠురోగి అగునట్లు శపించెను. శాపగ్రస్తుడైన రుక్మాంగదుడు కుష్ఠురోగనివారణకై నారదమునీంద్రుని ఉపదేశానుసారము, గణపతిని ధ్యానించి, పూజించి, రోగవిముక్తుడయ్యెను.

కాని మునిపత్నియైన ముకుందకు రుక్మాంగదునిపై మోహము వీడలేదు. ఇది గ్రహించి ఇంద్రుడు రుక్మాంగదుని రూపములో వచ్చి, ముకుంద కోర్కెను తీర్చెను. ముకుందకు మగశిశువు జన్మించెను. అతనికి మునీశ్వరుడు

'గృత్సమదుడు' అని నామకరణము చేసెను. గృత్సమదుడు మునీశ్వరుడాయెను. ఒకనాడు అత్రి, విశ్వామిత్రుడు మరియు ఇతర మనులతో గృత్సమదుడు ఆధ్యాత్మిక వాగ్వివాదమునకు దిగగా, వారు 'నీవు ఋషిపుత్రుడవు కావు, రుక్మాంగద రాజపుత్రుడవు. అందుచే మా పంక్తిలో కూర్చొనతగవు" అని అతనిని అగౌరవించిరి. గృత్సమదుడు చింతాక్రాంతుడై, తన తల్లియైన ముకుందను నిజము చెప్పుమని అడిగెను. ఆమె నిజము చెప్పెను. గృత్సమదుడు కోపగించి తన తల్లిని 'ముళ్ల పండ్లుగల వృక్షముగా మారి అందరిచేత వదిలివేయబడుదువుగాక' అని శపించెను. ఆమె కూడ తన కుమారునకు 'త్రిలోకాలకూ కంటకుడైనవాడూ, మహా బలపరాక్రమేతుడైన రాక్షసుడు కుమారునిగా జన్మించుగాక!' అని ప్రతిశాపమిచ్చెను. అప్పుడు ఆకాశవాణి 'గృత్సమదుడు ఇంద్రుని పుత్రుడు' అని పలికెను. తల్లి, కుమారులు ఆశ్చర్యచకితులైరి. కాని గృత్సమదుడు తన స్థితికి చింతించుచు, పుష్పకవనమునకు పోయి, కేవలము వాయువును భక్షించుచు వేయి సంవత్సరములు విఘ్నేశ్వరుని ధ్యానించుచు తపస్సు చేసెను. ఆ తపస్సునకు మెచ్చి, వినాయకుడు, "నీవు చాలా గొప్ప వేద బ్రాహ్మణుడవుగా, ద్రష్టగా కీర్తిని సంపాదించెదవు" అని వరమిచ్చెను. గృత్సమదుడు సంతోషించి, "నీవు ఇక్కడనే అనుగ్రహమూర్తివై వెలసి, భక్తుల కోర్కెలను తీర్చుచుండుమని" కోరెను. వినాయకుడు అంగీకరించెను. ఈ విధముగా ఇచ్చట వరద వినాయక స్వయంభువమూర్తి వెలిసెను. తరువాత గృత్సమదుడు గణేశ ఆలయమును నిర్మించి ఆ మూర్తిని అందు ప్రతిష్ఠచేసెను.

ఈ అఖ్యానమును ఎవరు వింటారో, పఠిస్తారో వారు సకల అభీష్టములను పొంది, గణేశానుగ్రహమువలన మోక్షమును పొందగలరు. శ్రీగణేశ పురాణమందలి 27,28, 36, 37 అధ్యాయములలో ఈ అఖ్యానము



చెప్పబడినది.

**గమనిక :** మహాడ్ గ్రామము రాయగఢ్ జిల్లాలోని ఖిలాపూర్ తాలూకాలో ఉన్నది. పూనా – బొంబాయి రైలు మార్గములో కర్జత్ నుండి యీ గ్రామము 24 కి.మీ. దూరములో నున్నది.

**విఘ్నేశ్వరాయ వరదాయ సురప్రియాయ లంబోదరాయ సకలాయ జగద్ధితాయ ।**
**నాగననాయ శ్రుతియజ్ఞ విభూషితాయ గౌరీసుతాయ గణనాథ నమో నమస్తే ।**
**భక్తార్తిశనపరాయ గణేశ్వరాయ సర్వేశ్వరాయ శుభదాయ సురేశ్వరాయ ।**
**విద్యాధరాయ వికటాయ చ వామనాయ భక్తప్రసన్నవరదాయ నమో నమస్తే ॥**

**(సశేషం)**

## ఆరోగ్య చిట్కాలు

శ్రీమతి గురజాడ పేరిందేవి, హైద్రాబాద్

**కంటి చూపుకి :** 1. పచ్చి పెసలతో చేసిన అట్లుతినాలి
2. ద్రాక్ష, మామిడి, ముల్లంగి, వెల్లుల్లి కళ్లకు మేలు చేస్తాయి. కనుక ఎక్కువగా తినాలి.
3. పొన్నగంటి కూర, క్యారెట్ ప్రతిరోజు తినాలి.

**జ్ఞాపకశక్తికి :** తెల్లఉల్లిపాయ పచ్చిది తినాలి. దానిమ్మ పండు గింజలు తరచూ తినాలి. దాసిన చెక్క ప్రతిరోజు తినాలి

**ఎముక పుష్టికి :** జొన్నరొట్టె, గోధుమ, వెల్లుల్లి, నల్లేరు వడలు ఇవి ఎముకలకు బలాన్నిస్తాయి. నువ్వులు, బెల్లం కలిపి తినాలి.

**వడదెబ్బకు :** వడదెబ్బ తగిలితే మంచి గంధం నీళ్లల్లో కలిపి త్రాగితే పోతుంది.

**సుఖవిరోచనానికి :** పాలల్లోగానీ, పెరుగులో కానీ అరటిపండు కలిపి తినాలి.

# సాయి సచ్చరిత నుండి

ఎవరైనా వానచినుకులను లెక్కపెట్టవచ్చు, తుఫానులను ఆపవచ్చు కాని సాయినాథుని అద్భుతాల అగాథాన్ని కొలవడం మాత్రం అసాధ్యం.

"ఇలా చూడు ! ఇది మసీదు ద్వారకామాయి" అని బాబా మరలా "మన ద్వారకామాయి". ఈ మసీదు తన బిడ్డల నందరినీ కాపాడుతుంది. ఒకమారు ఎవరైనా ఆమె ఒడిలో కూర్చోగానే వారి చింతలను అన్నింటినీ దూరం చేస్తుంది" అని అన్నారు.

ఈ మసీదుమాత కరుణ చాలా గొప్పది. ఆమె శ్రద్ధగల తన భక్తులందకరికి నిజమైన తల్లి. తన బిడ్డలను కలుగు ఆపద అది ఎంత పెద్దదైనా దాన్ని నిర్మూలించగలదు. అందువల్ల ఆమె నీడలో కూర్చున్న ఎవరైనా రక్షించబడగలరు. ఏలననగా ఆనందాన్ని కలిగించు స్థలం. అతనికై ప్రత్యేకముగా వుంచబడుతుంది.

నా భక్తులు ఎక్కడైనా వుండవచ్చు, వెయ్యి మైళ్లదూరంలోనైనా, అవసరమైనప్పుడు అతణ్ణి పక్షికాలికి దారం కట్టి లాగినట్లు నావద్దకు లాక్కొంటాను అని బాబా తరచుగా చెప్పేవారు.

నా మాటలు నమ్మండి. నేను ఈ శరీరాన్ని త్యజించిన తర్వాత కూడా, సమాధిలోని నా ఎముకలు మీకు భద్రతను కలిగిస్తూనేవుంటాయి. నేనే కాదు, నా సమాధికూడా, సంపూర్ణ విశ్వాసంతో శరణుజొచ్చిన వారితో మాట్లాడుతుంది. వారితో పాటు తిరుగుతూ వుంటుంది.



"మీ చూపుల నుండి నేను మరుగైపోతున్నానని విచారపడకండి. నా ఎముకలు మీ ప్రార్థనలను వింటాయి. మీతో మాట్లాడుతాయి. మీ సంక్షేమ బాధ్యతను వహిస్తూవుంటాయి."

విశ్వాసంతో మాత్రమే నన్ను స్మరించండి. స్వార్థభావాలు లేకుండా ప్రార్థించండి. మీ సంక్షేమం తప్పక పర్యవేక్షించబడుతుంది.

నేను నా భక్తులకు బద్ధుడను. సదా నేను వారి ప్రక్కనే నిలబడివుంటాను. నేను ప్రేమకై సదా ఆకలితో వుంటాను. నేను వారి పిలుపుకై ఎదురుచూస్తూంటాను అనేవారు.

నీవు నన్ను సదా 'సాయి, సాయి' అని జపించినచో నేను నిన్ను సప్తసముద్రాలను దాటించగలను. నీవు ఈ మాటలు నమ్మినచో తప్పక లాభాన్ని పొందగలవు.

నాకు 16 విధాలు లేక 8 విధాల పూజలు అక్కరలేదు. ఎక్కడ అనంతమైన భక్తివుంటుందో అక్కడ నేను వుంటాను.

బాబా మహిమలు వినడం బహుపుణ్యప్రదం, సాయిని గూర్చిన ప్రశంసలను వింటూవుండు. ఆయన రూపాన్ని హృదయంలో ప్రతిష్ఠించుకో, నిరంతరం సాయిని ధ్యానించు అది నీ ప్రాపంచిక జీవితబంధాలను తెంచివేస్తుంది.

ఆయన ఎవరిపై తన అనుగ్రహాన్ని వర్షిస్తారో వారికి ఊహించుటకు వీలులేని సంఘటనలను కల్పిస్తూ వివిధరూపాల్లో దర్శనమిస్తారు.

# శ్రీలలితా సహస్రనామములు(అర్ధసహితము)

(గతసంచిక తరువాత భాగం) **– యలమిల్లిసరోజినిజోగారావు.** హైదరాబాద్

**83."ఓం బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుత వైభవాయై నమః" :** సకల రాక్షసులను దునిమి, లోక సంరక్షణిని – బ్రహ్మ – విష్ణు – దేవేంద్రాది – సకల దేవతలు స్తుతించి, ప్రసన్నురాలగుటకు ప్రార్థించిరి. శ్రీమత్ షణ్ముఖ విఘ్నరాజ జననికి ప్రణమామ్యహమ్.



**84. "ఓం హరనేత్రాగ్ని సందగ్ధకామ సంజీవనౌషధయే నమః" :** హరుని త్రినేత్రము తెరచి, అగ్నిచే మన్మధుని దహింపజేయగా, శివకామేశ్వరి పరమయోగేశ్వరేశ్వరుడు, విరక్తుడు అయిన కామేశ్వరుని ప్రసన్నుని చేసి, తనకు, అనుకూలునునిగా మార్చి మన్మధుని పునర్జీవింపజేసెను. శ్రీకామసంజీవనికి శిరసానమామి. (కాముడు అనగా మన్మధుడు). మన్మధుని సంజీవనీ ఓషధియైనది.

**85. "ఓం శ్రీమద్వాభవకూటైక స్వరూపముఖపంకజాయై నమః" :** శ్రీమాత మంత్ర రూప వర్ణన అనగా సూక్ష్మరూపము వర్ణించారు. పైనామములందు స్థూలవర్ణన చెప్పారు. 1.స్థూల 2. సూక్ష్మ 3. సూక్ష్మతర 4. సూక్ష్మతమము అను చతుర్విధ ఆరాధనలు శాస్త్రం చెప్పింది. 1. స్థూలము – శ్రీగాయత్రి 2. సూక్ష్మము – పంచాదశీ విద్య 3. సూక్ష్మతరం – కామకళబీజము 4. సూక్ష్మతమము – శ్రీవిద్య (సహస్రపద్మాయలయయైన శ్రీచిత్కలాసత్వము). సూక్ష్మరూపాన్ని – పంచదశివిద్యగా 15 బీజాక్షరములను, 3 కూటములుగా విభజించి, ఆరాధన చేయమన్నారు. 1. వాగ్భవకూటము 5 బీజాక్షరములు "క ఏ ఈ ల హ్రీం" – "క" తో ప్రారంభం. కనుక "కాది కూటము" అని కూడా అంటారు. ఈ మొదటి బీజాక్షరము. శ్రీపద్మముఖియొక్క ముఖకమలము, వాక్కునకు స్థానముగా వర్ణించారు. మన శరీరమునకు, శిరస్సు నుండి కంఠము వరకు–కన్నులు, పెదవులు, చెవులు, ముక్కు, నోరు – వాక్కునకు పుట్టుక స్థానముగా చెప్పారు. వాక్కుని వాగ్దేవిగా, వాగ్వాణిగా ఆరాధిస్తారు. శ్రీసరస్వతీ దేవికి సాష్టాంగనమస్కారం.



**86. "ఓం కంఠాధః కటి పర్యంత మధ్యకూటస్వరూపిణియై నమః":** శ్రీదేవియొక్క సూక్ష్మరూపవర్ణన పంచదశాక్షరీలోని "మధ్యమకూటము" "కామరాజకూటము" అని కూడా అంటారు. బీజాక్షరములు "హ స క హ ల హ్రీం" అక్షరములు. కంఠమునుండి కటివరకు "మధ్యమకూటమి" అని పేరు. ఇచట నాదము, జ్ఞానమునకు స్థానము. (సశేషం)


## శ్రీషిరిడీ సాయి సేవాసమితి

5వ లైను, కృష్ణనగర్, గుంటూరు – 522 006

శ్రీ షిరిడీ సాయిబాబా 90వ మహాసమాధి మహోత్సవం మరియు

## శ్రీసాయి భక్త మహా సమ్మేళనము

### ది.26 మరియు 27 తేదీలు, జనవరి, 2008 తేదీలలో

గుంటూరు బృందావన్‌గార్డెన్సులో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో భక్తిప్రపత్తులతో వైభవముగా నిర్వహించబోవు మహోత్సవాలను జయప్రదము చేయుటకు సాయిభక్తులను ఆహ్వానించుచున్నాము. అందరికి అన్న సంతర్పణ కార్యక్రమము కలదు. రండి ! అందరం భాగస్వామ్యులవుదాం!

సాయిప్రేమకు సదా పాత్రులవుదాం !

**ఫౌండర్ : ఆర్.యస్.హరినాథ్ బాబు, సెల్ : 9866638589**

**యం.రంగస్వామి, సెల్ : 9441065438,**

**యం.సాయిరాం : సెల్ : 9394154838**

రండి ! చేయి చేయి కలుపుదాం ! సాయినామం పలుకుదాం !

# ఆత్మతత్త్వవిచారము

***(దేహభ్రాంతి లేకుండుటయే ఆత్మజ్ఞానము)***

*(గత సంచిక తరువాయి భాగము)*

**-శంబాన నారాయణరావు,** *బొబ్బిలి*



## 6. అరిషడ్వర్గాలు

### మోహము

1. మోహము అంటే మమకారము. దీని మూలంగా మనుష్యునిలో స్వార్థం పెరుగుతుంది. 'నాది', 'నా వారు' అనే గుణం వీరికుంటుంది. దీనివలన సంపాదించిన సంపదలన్ని శాశ్వతమనుకుంటాడు. అంత్యకాలము దాపురించినప్పటికి, డబ్బుపైన, తన సంతానంపైన మమకారం పోదు.

2. ధృతరాష్ట్రునికి దుర్యోధనుడుపై మమకారం వలన తనయుడు ఎన్ని తప్పులు చేసిన మందలించలేదు. ఈ గుణం కలవారు దేనిపై మమకారం ఉండునో దానినే తపిస్తూ మరణిస్తారు. అట్టివారు మరణానంతరం ఆ జన్మెత్తవలసిఉండును. జడభరతుడు లేడిపై మమకారం పెంచుకొని లేడి జన్మెత్తాడు. అంటే మమకారం (మోహం) జనన మరణ చక్రమును దాటించలేదు.

3. శిరిడీ సాయిబాబా విజయానందు అనే సాధువునకు తల్లిపై మమకారం వలదని చెప్పి, భాగవతమును పారాయణ చేయించి ముక్తిని 58గజేసారు.





### మదము

1. మదం కూడా అహంవంటిదే. ప్రతిపనిని తానే చేయగలను అనుకొనుట మదమే అవుతుంది. వీరు ఎదుటవారిని చాలా తక్కువగా అంచనా వేస్తారు.

2.దుర్యోధనుడు మదంచే పాండవులను తక్కువగా అంచనా వేస్తాడు. రావణాసురుడు మదం అట్టిదే. మదంచే హిరణ్యకశిపుడు తనకు చావు లేదనుకుంటాడు.

3. ప్రస్తుతసమాజంలో కూడా ఉన్నతస్థితిలో ఉన్నవాడు తనకు ఎదురులేదనుకుంటాడు. ఇలాంటివారు భగవంతునివైపు తన దృష్టిని తిప్పలేరు. ఎందుకంటే వారు దేనిని ఖాతరు చేయరు. ఆ గుణమే వారికి పాపాలపంట అవుతుంది. అలాంటప్పుడు మదాంధులు ముక్తిమార్గంను ఎట్లా చేరగలరు?

### మాత్సర్యము

మాత్సర్యం అంటే అసూయ. దీనిని ఈర్ష్య అని కూడా అంటారు. కొందరు ఇతరుల ఆస్తులను చూచి అసూయ పడతారు. ఇతరుల పిల్లలు బాగా చదువుకుంటే అసూయ. ఇతరులు మంచి దుస్తులు ధరిస్తే అసూయ. భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటే అసూయ. ఈ విధంగా ప్రతిదానికి అసూయపడేవారికి ఎలాంటి లాభం ఉండదు. కాని ఈ అసూయ బీజం మనస్సును కల్లోల పరచి మనశ్శాంతి లేకుండా చేస్తుంది.

2. ఏకలవ్యుని పరాక్రమమునకు అసూయచెందిన ద్రోణుడు, ఏకలవ్యుని కుడిచేతి బొటనవేలిని గురుదక్షిణగా తీసుకొని, అపఖ్యాతి

పాలవుతాడు. ఈ అసూయకు కారణం అర్జునునిపై ద్రోణునికి గల మమకారం.

3. అందుకే బాబా అంటారు "అసూయ లేకపోతే ప్రపంచంలోని సంపదలన్నీ నీకు చెందుతాయి". అరిషడ్వర్గాలలో ఒకటి ఇంకొకదానిని ప్రేరేపిస్తుంది. కావున ఒకటి నాశనమైతే మిగిలినవి నశిస్తాయి. శత్రువులందరిని ఒకేసారి మట్టుపెట్టలేము కదా !

4. తన భక్తురాలగు తర్‌ఖడ్‌భార్య నుండి ఆరు రూపాయల రూపంలో అరిషడ్వర్గాలను దక్షిణగా తీసుకుంటారు బాబా. కావున భగవంతుని నమ్మితే ఆ విద్యను అంతం చేస్తారు. (అరిషడ్వర్గాల వంటివి అంతం చేస్తారు.)

5. అరిషడ్వర్గాలను అదుపు చేయుటకు –

**కామం కలిగితే – కామంవలన కలిగే కష్టాల గురించి ఆలోచించు**

**క్రోధమొస్తే – సహనం గురించి ఆలోచించు**

**లోభముంటే – దాతృత్వం గురించి ఆలోచించు**

**మోహముంటే – వివేకం గురించిఆలోచించు**

**మదం కలిగితే – అణుకువ గురించి ఆలోచించు**

**మత్సరం కలిగితే – ప్రేమ, ప్రయోజనాల గురించి ఆలోచించు**

6. శత్రువును జయించాలనుకొండి, శత్రువునకు ఆశ్రయం యిచ్చినవారిని వశపరచుకుంటే శత్రువు నిష్క్రమిస్తాడు. అరిషడ్వర్గాలకు ఆశ్రయమిచ్చేవి ఇంద్రియ విషయాలు, మనస్సు, బుద్ధి. అరిషడ్వర్గాలను జయించాలంటే ఇంద్రియ నిగ్రహాన్ని అలవరచుకోవాలి.

**సద్గురు శ్రీసాయిపాదుకార్పితమస్తు**

**శుభవ భవతు**



# అసలైన ఆరోగ్యానికి సిసలైన అవసరాలు

*(60లో 20 గ్రంథము నుండి)*

1. వెలుగొచ్చేవరకు పరుండటం మాని, వేకువఝామున లేవాలి.
2. బెడ్‌కాఫీలు మాని, పరగడుపున ఎక్కువ మంచినీరు తాగాలి.
3. వేడినీరు స్నానం మాని, ఉదయం చన్నీళ్ళతో స్నానం చేయాలి.
4. సబ్బులు, షాంపులు మాని, గుడ్డతో చర్మం మర్ధన చేయాలి.
5. ఉదయం పేపరుపై మనస్సు మాని, సుఖవిరోచనంపై మనస్సు ఉంచాలి.
6. చెమట పట్టకుండా తినడం మాని, చెమటపడ్డైనే తినటం మంచిది.
7. పూరీలు, దోసెలు మాని మొలకెత్తిన విత్తనాలు తినాలి.
8. పచ్చికొబ్బరిని క్రొవ్వుఅనడం మాని, సంపూర్ణాహారం అనడం మంచిది.
9. తినేటప్పుడు నీరు త్రాగడం మాని, తినే అరగంట ముందు లీటరు నీరు త్రాగాలి.
10. కష్టంగా జీర్ణమయ్యేవి రాత్రికి మాని ఉదయం తినటం మంచిది.
11. కూరలకు తొక్కలు తీయడం మాని, కొద్దిగా ఉడకనివ్వడం మంచిది.
12. కూరలను వేయించడం మాని, కొద్దిగా ఉడకనివ్వడం మంచిది.
13. భోజనం చేసేటప్పుడు మాటలు మాని, మనస్సు పెట్టి తినడం మంచిది.
14. ఆహారాన్ని నమలకుండా మ్రింగడం మాని, పదే పదే నమలాలి.
15. పగటిపూట నిద్దురమాని, రాత్రికి గాఢనిద్ర మంచిది.
16. ఖరీదుగల హైబ్రిడ్ పళ్లు తినటంమాని, నాటుపళ్ళు తినడం మంచిది.
17. పళ్ళలోని పిపి ఊసివేయడం మాని అది మింగడం మంచిది.
18. గదులలో మగ్గడం మాని, ఎండ తగలడం రోగనిరోధకానికి మంచిది.
19. పనికిమాలిన కాలక్షేపము మాని, దైవచింతన మంచిది.



# లేఖలు



డిసెంబర్ నెల "సాయిదర్శన్" పత్రికలో పూజ్యులు శ్రీశ్రీశ్రీ గణేష్‌నాథ్‌జీ మహారాజ్‌వారి ప్రవచించిన దివ్యప్రవచనాల్ని చదివాను. మహరాజ్‌గారు ప్రవచనలు అద్భుతం. ఎంతో మనస్సుకు ఆనందం కలిగించింది. వారు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినలేకపోయినందుకు విచారించాను.

శ్రీగణేశ్‌నాథ్‌గారు, సాయిస్వరూపం గురించి, వారి మూలతత్త్వం గురించి చక్కగా చెప్పారు. అనేక ధర్మాలమూలం సాయి. సర్వమతమిళితము శ్రీసాయి. ఈ రోజుల్లో గురువుల గురించి రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. సాయిభక్తులను గందరగోళపరిస్థితులలోకి దించుతున్నాయి. వాటి అన్నిటికి చక్కని సమాధానం ఈ వ్యాసం.

నేను గత నెలలో మిమ్మల్ని కలిసినప్పుడు, ఈ వ్యాసాలను డిటిపిలో వున్న దీన్ని నాకు చదివే భాగ్యమును కలిగించారు. మీకు నా కృతజ్ఞతలు. ఇలాంటి చక్కని విషయాలను, వ్యాసాలను మాకు సదా అందించేందుకు, మీకు సాయినాథుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నాను.

**అప్పారావు, పి.,** రాజమండ్రి

నా పేరు 'సాయివికాస'. నేను తిరుపతి వాస్తవ్యురాలను. నేను ప్రతి మాసము బాబా యొక్క బహుమతిగా లభిస్తున్నటువంటి 'శ్రీసాయిదర్శన్' మాసపత్రికను చదివి బాబా తత్త్వం గురించి ఎన్నో విషయాలు తెలుసుకొని తరింపబడ్డాను. దానికి మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 'శ్రీసాయిదర్శన్' అంటే ప్రతినెల వస్తున్నది ఒక పత్రిక కాదు. సాక్షాత్తు శ్రీసాయినాథుడే ! ఆ రూపంలో మా ఇంటిలో అడుగు పెట్టి మాకు జ్ఞానబోధ చేస్తున్నట్లు మాకు భావన కలుగుతుంది. మొదటి తారీఖునుంచి మా ఇంటిల్లిపాలిది 'శ్రీసాయిదర్శన్' కోసం ఎదురుచూస్తూంటాము. ఇందులోని విషయాలను చదివి వాటిని ఆచరించి మేము పునీతులమవుతున్నాము. బాబాకు మరింత చేరువకావడానికి మాకు ఉపయోగపడుతున్నది. మేము రెండు సంవత్సరముల నుండి 'శ్రీసాయిదర్శన్' మాస పత్రిక చదువుతున్నాము. ఇప్పటికి మాలో ఎంతో మార్పు జరిగింది. దీనికి కారణం 'శ్రీసాయిదర్శన్' ప్రచురిస్తున్నటువంటి నిరంతర సదా సాయి సేవకులైన శ్రీరావూజీగారికి ఎలా కృతజ్ఞతలు తెలపాలో అర్థంకావటం లేదు. మాలాగే ఎంతోమంది 'శ్రీసాయిదర్శన్' ద్వారా బాబా తత్త్వాన్ని అర్థంచేసుకుని ముందుకు వెళ్తున్నారు. మీ ద్వారా బాబా మాకు అందించినటువంటి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాము.

'శ్రీసాయిదర్శన్' ద్వారా బాబావారు నాకిచ్చినటువంటి ఒక సందేశాన్ని నాకు కలిగినటువంటి బాబావారి గొప్ప అనుభూతిని మీ ముందు వుంచుతున్నాను. ఈ అనుభవాన్ని నేను ఆచరించి ఎలాంటి అనుభూతులను పొందాను అన్నది మీకు వివరిస్తున్నాను. అనుక్షణం బాబాతో జీవిస్తున్నటువంటి నాకు బాబా అనుగ్రహధారలు నాపై ఇంకా వర్షించాలని, నిరంతరం ఆయన సేవలో తరింపబడాలని ఆశిస్తూ మీయొక్క ఆశీర్వాదాలు నాకు ఎల్లవేళలా వుండాలని కోరుకుంటూ...

జై సాయిరాం

శ్రీమతి సాయివికాస, భవనీనగర్, బాలాజీ అపార్ట్‌మెంట్స్, తిరుపతి

# వార్తలు

**పశ్చిమగోదావరి జిల్లా :** ది.23-12-07న తాడేపల్లిగూడెం, పశుపతినగర్‌లో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరసాయిమందిరమునందు శ్రీదత్తాత్రేయజయంతి ఉత్సవముల సందర్భముగా అఖండ దీపారాధన శ్రీపుష్పాల మురళీకృష్ణదంపతులచే, దత్తాత్రేయవిగ్రహములకు పంచామృతాభిషేకం, సహస్రనామపుష్పపూజ, అనంతరం దత్తహోమకార్యక్రమం, శ్రీదంగేటి సూర్యారావు, రిటైర్డ్ (యమ్.ఇ.వొ.)దంపతులచే జరుపబడినది. బీదవారికి దుప్పట్లు ఆడిటర్ రామకృష్ణగారిచే పంచబడినవి. తదుపరి అన్నదానం జరుపబడినది.

**- యస్.సూర్యప్రకాశరావు** (సాయిరాం) తాడేపల్లిగూడెం.

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిగుడి వద్ద రాజమండ్రి దానవాయిపేట షిరిడీసాయిబాబా సేవాశ్రమంవారిచే శ్రీషిరిడీ సాయి సత్సంగం 16-12-2007 ఆదివారం సాయంత్రం నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, శ్రీసాయిఅష్టోత్తరపూజ, 'ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి' నామస్మరణ, శ్రీసాయిజీవిత చరిత్ర ఒక అధ్యాయ పారాయణ, ధ్యానం, ప్రసంగాలు, భజన నిర్వహించిరి. హైద్రాబాద్ శ్రీసాయిదర్శన్‌వారిచే ప్రచురింపబడిన శ్రీసాయిదర్శన్ డిసెంబర్ పత్రిక, శ్రీదాసుగణూకృత శ్రీసాయినాథస్తవనమంజరి మరియు శ్రీసాయిబాబా జీవిత సంగ్రహము పుస్తకములు, పేకేరు శ్రీసాయిఫౌండేషన్‌వారిచే పంపబడిన శ్రీసాయిచాలీసా, శ్రీదత్తాత్రేయ చాలీసా, శ్రీ పి.వీరభద్రరావు, శ్రీకె.వి.శ్రీనివాసులచే ప్రచురించిన శ్రీసాయి ఆదేశాలు, శ్రీసాయిదివ్యామృతాలు సాయిభక్తులకు పంపిణీచేసారు. అనంతరం భక్తులకు ప్రసాదములు పంచినారు.

Printed Published and owned by A.V.Ramana Rao at 1-5-62/2/B Maruthi Nagar, Hyderabad - 500 060. Printed at Roopa Art Centre, Keshav Memorial Lane, Narayanaguda, Hyderabad - 029. Editor - **A.V.Ramana Rao**

*Invitation*

**SHRI SHIRIDI SAI SEVA SAMITHI**

Krishna Nagar, Guntur - 522 006, A.P.

On 26 & 27 January, 2008

Venue : Dwarakamayee,

Sree Venkateswara Swamy Vari Temple premises,

Brundavana Gardens, Guntur - 522 006 (A.P.)

## 90TH MAHA SAMAADHI MAHOTSAV
## 26TH JANUARY 2008, Saturday

| | | |
|---|---|---|
| 6-00 A.M. | : | **Kakad Arathi-Naama Japam-Bhajans** |
| 9.00 A.M. | : | **Akhanda Jyothi Prajwalana** |
| | | **Shri D. Sankaraiah,** Hyderabad |
| Inauguration | : | **Shri D.M. Wamdar,** Trustee |
| | | Sri Sai Baba Samstan, Shirdi |
| Panel Discussion | : | **GLORY OF H.H. SHIRDI SAI BABA - AFTER MAHA SAMAADHI** |
| Moderator | : | **Pujyashri Vithalananda Saraswathi Maharaj** |
| 12 Noon | : | **MID DAY ARATHI** |
| Honourable Guest | : | **Shri Satyanarayanan,** I.P.S |
| | | I.G. of Police, Guntur Range |
| 2.30 P.M. | | **DELEGATES MEET- DEVOTEES EXPERIENCES** |
| **OPEN SESSION** | : | Moderator : **Sri Dwaraka Mohan Misra** |
| 5.00 P.M | : | **Healing Process for all Diseases** |
| | | by **Shri Raojee,** Sri Sai Darshan |
| 6.00 P.M. | : | **DHOOP ARATHI** |
| 6.30 P.M. | | ***90TH MAHASAMAADHI CELEBRATIONS*** |
| Jyothi Prajwalana | : | **Shri T.S. Balasundaram,** President |
| | | All India Sai Samaj, Chennai |
| Inauguration | : | **Shri Vithalananda Saraswathi Maharaj** |
| Presided by | : | **Shri R. Seshadri,** President |
| | | Sri Sai Spiritual Centre, Bangalore |
| Chief Guest | : | ***"Pancha Sahasravadhani"*** |
| | | **Dr. Medsani Mohan** |
| | | Project Director, Annamacharya Project, TTD |
| Honourable Guest | : | **Dr. J. Suresh Babu,** IAS |
| | | Chairman, Tobacco Board |

| | | |
|---|---|---|
| Souvenir Release by | : | **Shri D.M. Wamdar,** Trustee |
| | | Sri Sai Baba Samstan, Shirdi |
| Book Release by | : | **Vidwan Sri Gogineni Kanakaiah** |
| | | Founder, Tadikonda Educational Institutions |
| Sai Baba Life History | : | Published by **K. Rama Mohana Rao** |
| Guest Speakers | : | **Shri Vedananda Saraswathi,** Hyderabad |
| | | **Shri Dwaraka Mohan Misra,** Bhubaneswar |
| | | **Shri P.N. Mahton,** Patna |
| Felicitations by | : | **SHRI SHIRIDI SAI SEVA SAMITHI, GUNTUR** |
| 6.30 P.M | : | **"Shri Shirdi Sai Baba Musical Mono Play"** |
| | | by **Shri Hazi Baba Baig** |
| 10.00 P.M. | | **SEJ ARATHI** |

## SAI BHAKTA MAHA SAMMELAN
## 27TH JANUARY 2008, SUNDAY.

| | | |
|---|---|---|
| 6.00 A.M. | : | **KAKAD ARATHI, BHAJANS** |
| 9.00 A.M. | : | |
| Jyothiprajwalana | : | **Shri Satyapadananda Prabhujee** |
| Inauguration | : | **Shri Vithalananda Saraswathi Maharaj** |
| Pannel discussion | : | **IS SAI BABA - A GOD ?** |
| | | **ARE PRESENT GODS NOT ENOUGH !** |
| Moderator | : | **Shri M. Srimannarayana Murthy** |
| | | Matrusri Oriental College Jillellamudi |
| "SAI TATVAM" | : | Written by Aluru Gopala Rao |
| Book Release by | | **Matrusri D. Vimalamma** |
| 12 Noon | : | **MID DAY ARATHI** |
| 2.30 P.M. | : | **DOUBTS - CLARIFICATIONS** |
| Open Session | : | **Moderator : Guruswamy Mannava Satyam** |
| 5.00 P.M | : | **"Pallaki Seva"** Procession |
| 6.00 P.M | : | **DHOOP ARATHI** |

| | | |
|---|---|---|
| 6.30 P.M | : | **VALEDICTORY CELEBRATION** |
| Jyothi Prajwalana | : | **Dr. M. Nagamuni**, Hyderbad |
| Presided by | : | **Shri D.M. Wamdar**, Pune |
| Chief Guest | : | **Shri Vamsi Rama Raju**<br>Vamsee International, Hyderabad |
| Principal address | : | **Shri M. Srimannarayana Murthy**<br>Matrusri Oriential College, Jillellamudi |
| Guest Speaker | : | **Shri P.N. Mahton,** Patna |
| Divine Blessings | : | **H.H. Sri Sri Sri Viswayogi Viswamji Mahara**<br>Viswamandiram, Viswanagar. |
| Valediction | : | **Shri R. Seshadri,** Bangalore |
| Felicitations by | : | **SHRI SHIRIDI SAI SEVA SAMITHI. GUNTU** |
| 8.30 P.M | : | Devotional Musical Concert by<br>**Annamacharya Project, T.T.D., Tirupat** |
| 10.00 P.M | : | **SEJ ARATHI** |

2 Days - Programme Co-ordinators :

**Shri R. Purushothama Rao** **Dr. S. Madhusudana Rao**

Reception Incharge :

**Shri G.J.V.D. V. Prasad** **Shri D. Umamaheswara Rao**

★ ***Books released on this occasion will be distributed freely for coupon holders only. Coupon will be issed at the venue on 26t***

★ ***SHRI SHIRIDI SAI BABA MULTI COLOUR CALENDER-2008 Published by Gnana Sai Trust, Hyderabad-Shiridi & released b***

**R.S. HARANATHA BABU**

Founder President, Cell : 9866638589

[illegible]

[illegible]

[illegible]

**SRI SAI DARSHAN**

Dammaiguda, Nagaram Post,
Hyderabad - 500 083.
Phone : 040-65640220 Cell : 98667 48099
e-mail : srisaidarshan@rediffmail.com
Website : www.srisaidarshan.org.in

*invitation*

**SHRI SHIRIDI SAI SEVA SAMITHI**

Krishna Nagar, Guntur - 522 006, A.P.

On **26 & 27 January, 2008** Venue : **Dwarakamayee, Sree Venkateswara Swamy Vari Temple premises, Brundavana Gardens, Guntur - 522 006 (A.P.)**

**90th MAHA SAMAADHI MAHOTSAV**

**26th JANUARY, 2008, Saturday**

| | | |
|---|---|---|
| 6.00 A.M. | : | Kakad Arathi - Naama Japam -Bhajans |
| 9.00 A.M. | : | Akhanda Jyothi Prajwalana<br>Shri D. Sankaraiah, Hyderabad |
| Inauguration | : | Shri D.M.Wamdar, Trustee<br>Sri Sai Baba Samsthan, Shirdi |
| Panel Disucussion | : | GLORY OF H.H.SHIRIDI SAI BABA AFTER MAHA SAMAADHI |
| Moderator | : | Pujyashri Vithalananda Saraswathi Maharaj |
| 12 Noon | : | MID DAY ARATHI |
| Hon'ble Guest | : | Shri Satyanarayana, I.P.S.<br>I.G.of Police, Guntur Range |
| 2.30 P.M. | : | DELEGATES MEET<br>DEVOTEES EXPERIENCES |
| OPEN SESSION: | | Moderator: Sri Dwaraka Mohan Mishra |
| 5.00 P.M. | : | Healing Process for all Diseases<br>by Shri Raojee, Sri Sai Darshan |
| 6.00 P.M. | : | DHOOP ARATHI |
| 6.30 P.M. | : | 90th Mahasamadhi Celebrations |
| Jyothi Prajwalana: | | Shri T.S.Balasundaram, President<br>All India Sai Samaj, Chennai |
| Inauguration | : | Shri Vithalananda Saraswathi Maharaj |
| Presided by | : | Shri R. Seshadri, President<br>Sri Sai Spiritual Centre, Bangalore |
| Chief Guest | : | "Pancha Sahasravadhani"<br>Dr.Medsani Mohan<br>Project Director,Annamacharya Proj.TTD |
| Hon'ble Guest | : | Dr. J.Suresh Babu, IAS<br>Chairman, Tabocco Board |

| | | |
|---|---|---|
| Souvenir Released by | : | Shri D.M.WAMDAR, Trustee<br>Sri Sai Baba Samsthan, Shirdi |
| Book Released by | : | Vidwan Sri Gogineni Kanakaiah<br>Founder, Tadikonda Edu.Inst. |
| Sai Baba Life History | : | Pub. by K. Rama Mohan Rao |
| Guest Speakers | : | Shri Vedananda Saraswathi, Hyd<br>Shri Dwaraka Mohan Misra, Bhubaneswar<br>Shri P.N.Mahton, Patna |
| Felicitations by | : | SHRI SHIRDI SAI SEVA SAMITHI, GUNTUR |
| 8.30 P.M. | : | "Shri Shiridi Sai Baba Musical Mono Play" by Shri Hazi Baba Baig |
| 10.00 P.M. | : | SEJ ARATHI |

**SAI BHAKTA MAHA SAMMELAN**

**27th JANUARY 2008 SUNDAY**

| | | |
|---|---|---|
| 6.00 P.M. | : | KAKAD ARATHI, BHAJANS |
| 9.00 A.M. | : | |
| Jyothiprajwalana | : | Shri Satyapadananda Prabhujee |
| Inauguration | : | Shri Vithalananda Saraswathi Maharaj |
| Pannel discussion | : | IS SAI BABA - A GOD ?<br>ARE PRESENT GODS NOT ENOUGH ! |
| Moderator | : | Shri M.Srimannarayana Murthy<br>Matrusri Oreintal College, Jillelamudi |
| 'SAI TATVAM" | : | Written by Aluru Gopal Rao |
| Book Release by | : | Matrusri D.Vimalamma |
| 12 Noon | : | MID DAY ARATHI |
| 2.30 P.M. | : | DOUBTS - CLARIFICATIONS |
| Open Session | : | Moderator-Guru swamy<br>Mannava Satyam |
| 5.00 P.M. | : | "Pallaki Seva"Procession |
| 6.00 P.M. | : | DHOOP ARATHI |

[illegible]

# "[illegible]"

పేజీలు : 224    వెల : రూ. 40/-

[illegible]

15-03-2008 తేదీలోగా [illegible] రూ. 35/- [illegible]


**SRI SAI DARSHAN**
Dammaiguda, Nagaram Post,
Hyderabad - 500 083.
Phone : 040-65640220 Cell : 98667 48099
e-mail : srisaidarshan@rediffmail.com
Website : www.srisaidarshan.org.in


| | | |
|---|---|---|
| 6.30 P.M. | : | VALEDICTORY CELEBRATION |
| Jyothi Prajwalana | : | Dr.M.Nagamuni, Hyderabad |
| Presided by | : | Shri D.M.Wamdar, Pune |
| Cheif Guest | : | Shri Vamsi Rama Raju<br>Vamsee International, Hyderabad |
| Principal Address | : | Shri M.Srimannayana Murthy<br>Matrusri Oriental College, Jillelamudi |
| Guest Speaker | : | Shri P.N.Mahoton, Patna |
| Divine Blessings | : | **H.H.SriSri Viswayogi Viswamji Maharshi**<br>Viswamandiram, Viswanagar. |
| Veledictio n | : | Shri R. Seshadri, Bangalore |
| Felicitation by | : | SHRI SHIRIDI SAI SEVA SAMITHI,<br>GUNTUR |
| 8.30 P.M. | : | Devotional Musical Cocert by<br>Annamacharya Project, T.T.D., Tirupathi |
| 10.00 P.M. | : | SEJ ARATHI |

2 Days Programme Co-ordinators :
Shri R. Purushothama Rao    Dr.S.Madhusudana Rao
Reception Incharge :
Shri G.J.V.D. V. Prasad    Shri D.Umamaheswara Rao

**Books released on this occasion will be distributed freely for coupon holders only. Coupon will be issued at the venue on 26th**
**SHRI SHIRIDI SAI BABA MULTI COLOUR CALENER-2008**
**Published by Gnana Sai Trust, Hyderabad - Shiridi & released**

**R.S.HARANATHA BABU**
Founder President, Cell : 9866638589